

త్యాగాలకు..
## ప్రతీక బక్రీద్
- మసీదులు, ఈద్గాలలో ప్రార్థనలు
- సామూహిక ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి..
- ముందస్తుగా పోలీసుల బందో బస్తు


# ప్రభాత సమాచారం
https: epaper.
prabhathasamacharam.com
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
■ శనివారం | 7 జూన్ 2025 | ■ 14 పేజీలు


■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి

మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మూడు దశాబ్దాల ఉద్యమ కెరటం నింగికెగిసింది. నూనుగు మీసాల ప్రాయంలో అడవిబాట పట్టి విప్లవోద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన ఆ గొంతు శాశ్వతంగా మూగబోయింది. మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు, కుమ్రంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల డివిజన్ ఇంచార్జీ మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్(53) ప్రస్థానం ముగిసింది. ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో మైలారపు అడెల్లు మృతి చెందాడు. మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో తుదిశ్వాస విడిచాడు. బాల్యం నుంచి అభ్యుదయ భావాలు కలిగిన అడెల్లు మరణవార్త జిల్లాలోని పొచ్చెర గ్రామం ఒక్కసారిగా మూగబోయింది.

- బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో మృతి ■ 'కగార్' పేరిట కేంద్రం ఆపరేషన్
- ఇప్పటికే భారీగా మావోల మృతి ■ మూడు దశాబ్దాలుగా అజ్ఞాతంలోనే..
- 'మైలారపు' మరణ వార్తతో మూగబోయిన పొచ్చెర గ్రామం
- మృతదేహం అప్పగించాలంటున్న కుంటుబ సభ్యులు, గ్రామస్తులు
- మృతదేహాన్ని పంపిస్తే అంత్యక్రియలను నిర్వహించి రుణం తీర్చుకుంటాం
- అడెల్లు సోదరుడు మైలారపు సీతారాం, కుటుంబ సభ్యులు




## ఆగిన ఉద్యమ ఊపిరి..
# అస్తమించిన 'అడెల్లు'

ముగిసిన 'మైలారపు'
30ఏళ్ల ఉద్యమ ప్రస్థానం

6

వనమహోత్సవ
### లక్ష్యాన్ని పూర్తి చేయాలి
- మావల హరితవనం, కుంటాల జలపాతాల్లో సఫారీల ఏర్పాటు
- పీసీసీఎఫ్ డాక్టర్ సువర్ణ

### ప్రొటోకాల్ పాటించరా..!


7


### శాంతిభద్రల పరిరక్షణకే ఫ్లాగ్ మార్చ్
- బక్రీద్ పండగను శాంతియుతంగా జరుపుకోవాలి
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్
- 300 మంది పోలీసు సిబ్బందితో ఆదిలాబాద్‌లో ప్లాగ్‌మార్చ్

నిర్మల్ జిల్లాలో సమర్థవంతంగా
### ధాన్యం కొనుగోలు
- కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే రైతులు కంట్రోల్ రూమ్ నెంబర్ 9182958858ను సంప్రదించాలి
- రైతులు వదంతులు నమ్మొద్దు ■ నిర్మల్ కలెక్టర్ అభిలాష అభినవ్

3


13


ఆయిల్ ఫాం సాగుతో
### అధిక లాభాలు
- తక్కువ ఖర్చుతో ఎక్కువ లాభాలు
- ఆయిల్ ఫాం సాగుపై దృష్టి సారించాలి
- ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్




# రెవెన్యూ సదస్సుల ద్వారా భూ సమస్యల పరిష్కారం

**భూ భారతి గ్రామ రెవెన్యూ సదస్సుల్లో నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

భూభారతి చట్టం అమలుతో ప్రజల భూ సమస్యలకు పరిష్కారం లభిస్తోందని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం సారంగాపూర్ మండలంలోని యాకర్‌పల్లి గ్రామంలో నిర్వహించిన భూభారతి గ్రామ రెవెన్యూ సదస్సులో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గ్రామాల్లో భూభారతి రెవెన్యూ సదస్సులు నిర్వహించడం ద్వారా ప్రజల భూ సమస్యలను అధికారులే ప్రత్యక్షంగా గ్రామాలకు వచ్చి స్వీకరిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రభుత్వం భూభారతి చట్టాన్ని ప్రవేశపెట్టిన తరువాత భూ రికార్డుల పరంగా ఎన్నో సమస్యలు పరిష్కారమవుతున్నాయని తెలిపారు. ఈనెల 3వ తేదీ నుంచి 20వ తేదీ వరకు రెండు దశల్లో గ్రామ రెవెన్యూ సదస్సులు నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రజలు తమ భూ సమస్యలపై దరఖాస్తులను సదస్సుల సందర్భంగా సమర్పించాలని, వాటిని అధికారులు పరిశీలించి పరిష్కరిస్తారని కలెక్టర్ వివరించారు. దరఖాస్తులన్నింటినీ రిజిస్టర్లలో నమోదు చేసి, అభ్యర్థులకు రసీదులు అందించాలని అధికారులకు సూచించారు. సదస్సులకు హాజరయ్యే వారికి ఎటువంటి అసౌకర్యం కలగకుండా తగిన ఏర్పాట్లు చేయాలన్నారు. అనంతరం పంచాయతీ కార్యాలయ ఆవరణలో మొక్కలు నాటిన కలెక్టర్... ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణలో భాగంగా మొక్కలు నాటాలని పిలుపునిచ్చారు. ఆ తరువాత బడిబాట కార్యక్రమం, పాఠశాల విద్యార్థుల హాజరు, విద్యా ప్రమాణాలపై చేపడుతున్న కార్యక్రమాలపై మండల విద్యాశాఖ అధికారులను కలెక్టర్ వివరాలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, తహసీల్దార్ శ్రీదేవి, అధికారులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.



---

## ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలు

**▪ ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా**

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రభుత్వ పాఠశాలలు ప్రైవేట్ పాఠశాలలకు దీటుగా పనిచేస్తున్నాయని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. పదవ తరగతి ఫలితాల్లో ఉన్నత ఫలితాలను సాధించుకున్నామని పేర్కొన్నారు. మన్నూర్ జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని కలెక్టర్ ప్రారంభించి మాట్లాడారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థుల నమోదును పెంచే విధంగా ప్రతి ఒక్క పాఠశాల ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు కృషి చేయాలన్నారు. ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు, మౌలిక సదుపాయాలు, డిజిటల్ క్లాస్ రూమ్స్, బోధన, కృత్రిమ మేధా, తరగతుల నిర్వహణ గురించి తల్లిదండ్రులకు వివరించాలన్నారు. తెలుగు, ఇంగ్లీష్ మీడియంలో బోధన, ఆరోగ్య పాఠశాల నిర్వహణను వివరించాలని తెలిపారు. కార్యక్రమంలో జిల్లా విద్యాధికారి శ్రీనివాస్, మండల విద్యాధికారి ఉదయ్ రావు, పాఠశాల ప్రధానోపాధ్యాయులు సంతోష్ కుమార్ పాల్గొన్నారు.



## బక్రీద్ శుభాకాంక్షలు తెలిపిన కలెక్టర్



**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

బక్రీద్ పండుగను పురస్కరించుకొని ఆదిలాబాద్ జిల్లా కలెక్టర్ రాజర్షి షా శనివారం ముస్లిం సోదరులకు శుభాకాంక్షలు తెలిపారు. దైవ ప్రవక్త ఇబ్రహీం మహోన్నత త్యాగాన్ని స్మరించుకుంటూ బక్రీద్ పండుగ జరుపుకుంటారని, త్యాగనిరతికి బక్రీద్ నిదర్శనమన్నారు. ఈ పండుగ పేద, ధనిక అనే తారతమ్యం లేకుండా పండుగను భక్తిశ్రద్ధలతో ఆనందంగా జరుపుకుంటారని, అల్లాహ్ ఆశీస్సులు ప్రజలందరికీ ఎల్లప్పుడూ ఉండాలని కోరుకుంటున్నానని ఆయన ఆకాంక్షించారు.

## వరదల నియంత్రణకు చర్యలు తీసుకోవాలి

**▪ నిర్మల్ జిల్లా ఫ్లడ్ మ్యానువల్ -2025 పుస్తకావిష్కరణలో జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్**

**నిర్మల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

వర్షాకాలంలో సంభవించే వరదల్ని సమర్థంగా ఎదుర్కొనేందుకు సంబంధిత శాఖల అధికారులు ముందస్తు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ ఆదేశించారు. శుక్రవారం కలెక్టర్ తన చాంబరులో నిర్మల్ జిల్లా ఫ్లడ్ మ్యానువల్-2025 పుస్తకాన్ని విడుదల చేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గత సంవత్సరంలో జిల్లాలో నమోదైన వరదల వివరాలు, వాటి తీవ్రత, వాటివల్ల జరిగిన ఆస్తి, పంట నష్టం తదితర సమాచారాన్ని ఈ పుస్తకంలో సమగ్రంగా పొందుపరిచినట్లు తెలిపారు. నివాస గృహాలు, రహదారులు, వంతెనలు, వ్యవసాయ పంటలకు జరిగిన నష్టం అంచనాలు, విలువలు వివరంగా పొందుపరచినట్లు చెప్పారు. ప్రస్తుత వర్షాకాలంలో తక్షణం తీసుకోవలసిన చర్యలు, సహాయక చర్యలు, పునరావాస ఏర్పాట్లు వంటి అంశాలు ఈ మ్యానువల్‌లో పొందుపరిచినట్లు కలెక్టర్ పేర్కొన్నారు. సంబంధిత శాఖలు సమన్వయంతో పనిచేయాలని, ప్రజలకు ముందస్తు హెచ్చరికలు జారీ చేయడంలో జాప్యం జరగకూడదని సూచించారు. అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్ కుమార్, ముఖ్య ప్రణాళికాధికారి జీవరత్నం పాల్గొన్నారు.





## కూలిన పాఠశాల భవనం

**▪ ఇద్దరు చిన్నారులకు తీవ్రగాయాలు**

**▪ మరో ఇద్దరికి స్వల్ప గాయాలు**

**కుభీర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

పాఠశాల భవనం ఆవరణలో ఆడుకుంటున్న చిన్నారులపై పైకప్పు కూలి ఇద్దరికి తీవ్రంగా.. మరో ఇద్దరికి స్వల్పంగా గాయాల య్యాయి. నిర్మల్ జిల్లా కుభీర్ మండలం అంతర్ని గ్రామంలో జరిగిన ఈ సంఘటనపై గ్రామస్తులు తెలిపిన వివరాలివి. గ్రామానికి చెందిన బాల బాలికలు.. వేసవి సెలవులు కావడంతో రోజూ ఈ పాఠశాల భవనం నీడలో ఆడుకుంటున్నారు. భవనం ఆవరణలో శుక్రవారం ఆడుకుంటుండగా, ఒక్క సారిగా పాఠశాల పైకప్పు ఒకవైపు కూలిపోయింది. పిల్లలు పరుగులు తీయడంతో.. కొందరు శిథిలాల కింద చిక్కుకున్నారు. అక్కడే ఉన్న యువకులు వారిని రక్షించారు. ఈ ఘటనలో సాయికుమార్ (7), ప్రేమ్‌కుమార్(7)కు తీవ్ర గాయాలయ్యాయి. తలకు గాయమైన ప్రేమకుమార్ను భైంసా ఏరియా ఆస్పత్రిలో చికిత్స అనంతరం ఇంటికి పంపించారు. కాలు విరిగిన సాయికుమార్‌కు భైంసా ఏరియా ఆస్పత్రిలో శస్త్రచికిత్స చేశారు. బాలుడు ప్రస్తుతం కోలుకుంటున్నాడు. మరో ఇద్దరు చిన్నారులు ప్రణయ్(6), అభినయ్(6)లకు స్వల్ప గాయాలయ్యాయి. సాయికుమార్, లక్ష్మణచాంద మండలం నుంచి వేసవి సెలవుల్లో అమ్మమ్మ గ్రామమైన అంతర్నికి వచ్చి ఈ ప్రమాదంలో గాయపడ్డాడు. ఈ సంఘటనపై ఎంఈవో విజయ్ కుమార్‌ను వివరణ కోరగా.. పాఠశాల పాతభవనం కావడంతో కూలిపోయిందని తెలిపారు. ప్రధానోపాధ్యాయుడు సుభాష్ మాట్లాడుతూ.. ఉదయం బడిబాట కార్యక్రమం అనంతరం భవనం కూలిపోయిందని చెప్పారు. ఈ భవనాన్ని కూల్చివేయాలని గతంలోనే డీఈవోకు లేఖ రాసినట్లు చెప్పారు. పాఠశాలలు పునఃప్రారంభం అయ్యాక భవనం కూలి ఉంటే.. ఘోరం జరిగేదని గ్రామస్తులు ఆందోళన వ్యక్తం చేశారు.



# రైతుల ఖాతాలలో 645 కోట్ల రూపాయల జమ

**మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్**



**మంచిర్యాల, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

జిల్లాలో ప్రభుత్వ ఆదేశాల మేరకు ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల ద్వారా రైతుల వద్ద నుండి వరి ధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. జిల్లాలో 345 కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి 321 కేంద్రాలు ద్వారా 29 వేల 645 మంది రైతుల వద్ద నుండి 1 లక్ష 98 వేల 307 టన్నుల వరిధాన్యం కొనుగోలు చేసి సంబంధిత రైతుల ఖాతాలలో 345 కోట్ల 13 లక్షల రూపాయలు జమ చేయడం జరిగిందని తెలిపారు. రైతుల వద్ద నుండి పూర్తి స్థాయిలో నిబంధనల ప్రకారం వరిధాన్యం కొనుగోలు చేయడం జరుగుతుందని తెలిపారు. ప్రభుత్వ నిబంధనల ప్రకారం నాణ్యమైన వరిధాన్యంను రైతులు కొనుగోలు కేంద్రాలకు తీసుకువచ్చి కనీస మద్దతు ధర పొందాలని, రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు. కొనుగోలు చేసిన ధాన్యాన్ని కరీంనగర్లోని 68 మిల్లులకు, పెద్దపల్లిలోని 110 మిల్లులకు, జిల్లాలోని 22 మిల్లులకు తరలించడం జరుగుతుందని, మిల్లుల వద్ద ధాన్యం దిగుమతి ప్రక్రియ వేగంగా జరుగుతుందని తెలిపారు. ప్రతి రోజు 10 నుండి 20 కోట్ల రూపాయలు రైతుల ఖాతాలలో జమ చేయడం జరుగుతుందని, రైతు పండించిన ధాన్యం నష్టపోకుండా అన్ని చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. గత యాసంగి 2023-24 సీజన్లో 1 లక్షా 55 వేల 67 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయగా, యాసంగి 2024-25 సీజన్లో లక్షా 98 వేల 307 మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేయడం జరిగిందని, గతంతో పోలిస్తే ఈ సీజన్లో 78శాతం అంటే 53 వేల మెట్రిక్ టన్నుల కొనుగోలు కేంద్రాల ద్వారా సేకరించి కొనుగోలు ప్రక్రియ విజయవంతంగా ముగించామన్నారు.



# ఇండ్ల నిర్మాణాలు త్వరగా పూర్తి చేయాలి

- భూభారతి సదస్సుల ద్వారా సమస్యల పరిష్కారం
- ప్రతీ ఒక్కరు సన్న బియ్యం తీసుకోవాలి
- మంచిర్యాల జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**నెన్నెల, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
భూసమస్యల పరిష్కారం దిశగా ప్రభుత్వం ప్రవేశపెట్టిన భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలపై అందిన దరఖాస్తులను పరిష్కరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ అన్నారు. శుక్రవారం జిల్లాలోని నెన్నెల మండలం నర్వాయిపేట, జెండావెంకటాపూర్ గ్రామాలలోని గ్రామపంచాయతీ కార్యాలయాలలో నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సును మండల తహశిల్దార్ మహేందర్, ఉప తహసీల్దార్ ప్రకాష్‌తో కలిసి సందర్శించి దరఖాస్తుల ప్రక్రియను పరిశీలించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భూభారతి నూతన ఆర్.ఓ.ఆర్. చట్టంలో భాగంగా రెవెన్యూ సదస్సులు నిర్వహించి భూసమస్యలకు సంబంధించిన దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. ఈ దరఖాస్తులను రికార్డులతో సరి చూసి, క్షేత్రస్థాయిలో పరిశీలించి పరిష్కరించే దిశగా అధికారుల సమన్వయంతో చర్యలు తీసుకోవడం జరుగుతుందని తెలిపారు. ఈ నెల 20వ తేదీ వరకు జిల్లాలోని అన్ని మండలాలలో (పైలెట్ మండలం అయిన భీమారం మినహా) కార్యచరణ ప్రకారం రెవెన్యూ సదస్సులు నిర్వహించి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని తెలిపారు. నూతన చట్టంలో రికార్డులలో తప్పుల సవరణకు అవకాశం కల్పించడం జరిగిందని, రిజిస్ట్రేషన్, ముటేషన్ చేసేందుకు ముందు భూముల వివరాలు పూర్తి స్థాయిలో సర్వే చేసి, మ్యాప్ తయారు చేయడం జరుగుతుందని, పెండింగ్ సాదా బైనామా దరఖాస్తులను నిబంధనల ప్రకారం పరిష్కరించడం జరుగుతుందని, వారసత్వంగా వచ్చిన భూములకు విరాసత్ చేసే ముందు నిర్ణీత కాలంలో సమగ్ర విచారణ చేయడం, సంబంధిత వారసులకు నోటీసులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. దరఖాస్తుతో పాటు రిజిస్టర్డ్ దస్తావేజులు, రెవెన్యూ రికార్డులు జతపరిచినట్లయితే త్వరగా పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందని తెలిపారు. అటవీ భూములలో సాగు కొరకు షెడ్యూల్డ్ తెగల వారు చేసుకున్న దరఖాస్తులను అటవీ కమిటీ పరిశీలించి తగు చర్యలు తీసుకుంటుందని, గిరిజనులు సాగు చేసుకునే అవకాశం కల్పించడం జరుగుతుందని తెలిపారు. మండలంలో వ్యవసాయ సాగుకు అవసరమైన యూరియాను అందుబాటులో ఉంచేందుకు చర్యలు తీసుకుంటున్నామని తెలిపారు. ప్రజలకు ఎలాంటి ఇబ్బందులు తలెత్తకుండా మిషన్ భగీరథ పథకంలో నల్లా కనెక్షన్ల ద్వారా తాగునీటిని అందించడం జరుగుతుందని, నల్లా కనెక్షన్ లేని ప్రాంతాలకు నీటి ట్యాంకులు, ఇతర ప్రత్యామ్నాయ మార్గాల ద్వారా తాగునీటి సరఫరాకు చర్యలు తీసుకోవాలని అధికారులకు సూచించారు. మంచిర్యాల నుండి నర్వాయిపేట వరకు ఆర్.టి.సి. బస్సు నడిపించాలని గ్రామస్తుల అభ్యర్థన మేరకు బస్సు రవాణాకు చర్యలు తీసుకుంటామని తెలిపారు. అర్హత గల ప్రతి ఒక్కరికి ప్రభుత్వ సంక్షేమ ఫలాలు అందుతాయని, నూతన రేషన్కార్డు కొరకు చేసుకున్న దరఖాస్తులను క్షేత్రస్థాయిలో పరిశీలించి అర్హత గల వారికి కార్డులు జారీ చేయడం జరుగుతుందని తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీ ఆధ్వర్యంలో అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థుల సౌకర్యార్థం సకల సదుపాయాలు కల్పించడం జరిగిందని, ప్రభుత్వ పాఠశాలలలో విద్యార్థుల సంఖ్యను పెంపొందించాలని తెలిపారు. అనంతరం మండలంలోని మైలారం గ్రామంలోని 3221007 నంబర్ గల చౌకధరల దుకాణాన్ని సందర్శించి రేషన్ సన్నబియ్యం పంపిణీ ప్రక్రియను పరిశీలించారు. జిల్లాలో సన్నబియ్యం నిల్వలు సమృద్ధిగా ఉన్నాయని, కార్డుదారులు ఎలాంటి ఆందోళన చెందవలసిన అవసరం లేదని, చౌకధరల దుకాణం వద్ద తమకు కేటాయించిన రేషన్ సన్నబియ్యం తీసుకోవచ్చని తెలిపారు. ఈ కార్యక్రమంలో సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# చోరీకి గురైన వంద సెల్‌ఫోన్లను బాధితులకు అప్పగింత



- 15 రోజుల వ్యవధిలో 100 మొబైల్ ఫోన్లు రికరీ
- ఆదిలాబాద్ జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ జిల్లాలో చోరీకి, గల్లంతైన సెల్‌ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకుని బాధితులకు అప్పగించారు. జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాలతో 15 రోజుల వ్యవధిలో వంద సెల్‌ఫోన్లను శుక్రవారం పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం హాల్‌లో బాధితులకు తిరిగి అప్పగించారు. వీటి విలువ దాదాపు రూ.13 లక్షల విలువ ఉంటుందని ఎస్పీ వెల్లడించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు హర్యానా, మహారాష్ట్రలలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. జిల్లాలో ఇప్పటి వరకు 800 మొబైల్ ఫోన్లను బాధితులకు అందజేశామని, ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని పేర్కొన్నారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే పోలీస్ స్టేషన్‌ను గాని https://www.ceir.gov.in అనే వెబ్‌సైట్‌లో గాని సంప్రదించాలని ఈ సందర్భంగా ఎస్పీ సూచించారు. మీసేవ సెంటర్లలో చలాన్లు కట్టవలసిన అవసరం లేదని తెలిపారు. ఈ కార్యక్రమంలో స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, పట్టణ సీఐలు బి సునీల్ కుమార్, సీహెచ్ కరుణాకర్ రావు, కె ఫణిదర్, రిజర్వ్ ఇన్‌స్పెక్టర్ డి వెంకటి, ప్రత్యేక బృందం సభ్యులు పి.గోపి కృష్ణ, ఎస్ సంజీవ్, ఎంఎ రియాస్, మజీద్, జి త్రిశూల్, నవనీత్ రెడ్డి పోలీసు సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



జిల్లాలో సమర్థవంతంగా

# ధాన్యం కొనుగోలు

- ఎక్కడైనా ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే రైతులు కంట్రోల్ రూమ్ నెంబర్ 9182958858ను సంప్రదించాలి
- నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్

**నిర్మల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
జిల్లాలో వరి ధాన్యం కొనుగోలు ప్రక్రియను సమర్థవంతంగా నిర్వహిస్తున్నామని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ తెలిపారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో పౌరసరఫరాల శాఖ అధికారులతో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆమె పాల్గొన్నారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లా అంతటా వరి కొనుగోలు చివరి దశకు చేరుకున్నదని, మిగిలిన ధాన్యాన్ని నాలుగు రోజుల్లో పూర్తి చేయాలని అధికారులను ఆదేశించారు. అకాల వర్షాల వల్ల కొన్ని ప్రాంతాల్లో ఇబ్బందులు ఎదురైనప్పటికీ, అధికారుల సమిష్టి కృషితో సజావుగా కొనుగోలు కొనసాగిందని చెప్పారు. తడిసిన ధాన్యాన్ని కూడా రైతుల నుంచి మద్దతు ధరకు సేకరిస్తున్నామని, ఒక్క గింజ మిగలకుండా కొనుగోలు చేస్తామని హామీ ఇచ్చారు. ఇప్పటివరకు 1,76,843 మె.టన్నుల వరి సేకరించామని, గత ఏడాదితో పోలిస్తే 6,090 మె.టన్నులు అధికమని చెప్పారు. 38,841 మంది రైతులు పడి విక్రయించగా, మొత్తం ప్రక్రియను డీసీఎస్ఓ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ ద్వారా పర్యవేక్షిస్తున్నట్లు తెలిపారు. ధాన్యం కొనుగోలు ప్రక్రియలో ఇబ్బందులు ఎదురైతే కంట్రోల్ రూమ్ నెంబర్ 9182958858 ను సంప్రదించాలని సూచించారు. రైతులకు అసౌకర్యం కలగకుండా, అవసరమైన ఏర్పాట్లు చేయాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ఈ సమావేశంలో అదనపు కలెక్టర్ కిషోర్ కుమార్, డీసీఎస్ఓ కిరణ్ కుమార్, మేనేజర్ సుధాకర్,అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# వివాదాస్పద స్థలం పరిశీలన

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
ఆదిలాబాద్ పట్టణ పరిధిలోని జీఎస్ ఎస్టేట్‌లో గల వివాదాస్పద రోడ్డు స్థలాన్ని మున్సిపల్ కమిషనర్ సీవీఎన్. రాజు, ఎలక్ట్రిసిటీ ఎస్ఈ జేఆర్ చౌహాన్ శుక్రవారం పరి శీలించారు. కొంతమంది రియల్ వ్యాపారులు రోడ్డు స్థలాన్ని ప్లాట్లుగా మార్చి విక్రయించారంటూ పలువురు ఇటీవల కలెక్టర్ రాజర్షి షాను కలిసి ఫిర్యాదు చేశారు. దీనిపై విచారణ చే పట్టాలనే కలెక్టర్ ఆదేశాల మేరకు టౌన్ ప్లానింగ్ అధికారులతో కలిసి కమిషనర్ ఆ స్థలాన్ని పరిశీలించారు. కాలనీవాసులతో మాట్లాడి వివరాలు అడిగి తెలుసుకున్నారు. టీపీవో సుమలత, డీపీబీవో సాయికృష్ణ తదితరులున్నారు.



# క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలి

స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని ప్రారంభించిన ఎస్పీ అఖిల్ మహాజన్





**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
పోలీసు సిబ్బంది నిజాయతీ, క్రమశిక్షణతో విధులు నిర్వర్తించాలని ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. జిల్లా కేంద్రంలోని పోలీసు ముఖ్య కార్యాలయంలో స్పెషల్ బ్రాంచ్ కార్యాలయాన్ని శుక్రవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎప్పటికప్పుడు రికార్డులను నవీకరిస్తూ పెండింగ్ లేకుండా చూడాలని ఆదేశించారు. పోలీసు యంత్రాంగానికి స్పెషల్ బ్రాంచ్ నిఘా వ్యవస్థలా పనిచేస్తుందని తెలిపారు. అనునిత్యం ప్రజలతో కలిసి ఉంటూ సమాచారాన్ని సేకరించాలని సూచించారు. కార్యక్రమంలో అదనపు ఎస్పీ సురేందర్రావు, స్పెషల్ బ్రాంచ్ డీఎస్పీ పోతారం శ్రీనివాస్, డీసీఆర్బీ డీఎస్పీ నాగేందర్, ఇన్స్పెక్టర్లు మోహన్, సునిల్ కుమార్, కరుణాకర్రావు, వెంకటి, ఎస్సై అన్వర్ ఉల్లాఖ్, ఏఎస్సై సురేందర్, పోలీసు సిబ్బంది పాల్గొన్నారు.

# క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్ యాక్ట్ తప్పనిసరి

## నిర్మల్ జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్




**నిర్మల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
జిల్లాలోని ప్రైవేట్, ప్రభుత్వ ఆసుపత్రులు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ యాక్ట్ - 2010 నిబంధనలను కచ్చితంగా పాటించాల్సిందేనని జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్ అధికారులను ఆదేశించారు. శుక్రవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో జిల్లా స్థాయిలో క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ (రిజిస్ట్రేషన్ అండ్ రెగ్యులేషన్) చట్టం-2010, మహిళ శిశు రక్షణ చట్టాల అమలు, పర్యవేక్షణ అంశాలపై సంబంధిత అధికారులతో కలెక్టర్ సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలోని ప్రభుత్వ ప్రైవేటు ఆసుపత్రులలో ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందించాలని ఆదేశించారు. మహిళా శిశు రక్షణ చట్టాల అమలులో నిర్లక్ష్యం వహించరాదని తెలిపారు. ఆసుపత్రులు రోగుల నుండి అధిక చార్జీలు వసూలు చేయకూడదని, ప్రతి ఆసుపత్రిలో రేటు చార్ట్‌ను రిసెప్షన్ వద్ద స్పష్టంగా ప్రదర్శించాలని సూచించారు. రోగులతో మర్యాదగా మాట్లాడే తీరు ఉండాలని కలెక్టర్ స్పష్టం చేశారు. ప్రతి ఆసుపత్రిలో కనీస ప్రమాణాలను తప్పనిసరిగా పాటించాలని, బయో మెడికల్ వేస్ట్‌ను సక్రమంగా నిర్వహించాలన్నారు. జిల్లాలోని అన్ని ప్రైవేట్ వైద్య సంస్థలు, స్కానింగ్ సెంటర్లు, డయాగ్నొస్టిక్ ల్యాబ్‌లు తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్‌మెంట్స్ చట్టం కింద నమోదు చేసుకోవాలని స్పష్టం చేశారు. చట్టవిరుద్ధంగా పనిచేసే వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. చట్టం అమలుపై ప్రత్యేక దృష్టి సారిస్తూ, లింగ నిర్ధారణకు పాల్పడే వారిపై నిఘా పెట్టాలని సూచించారు. సంబంధిత చర్యలకు పాల్పడే వారిపై ఫిర్యాదు చేసేందుకు ప్రజలు టోల్ ఫ్రీ నెంబర్ 7337448722ను సంప్రదించాలని సూచించారు. ఆన్‌లైన్ మానిటరింగ్ వ్యవస్థను మరింత పటిష్టం చేయాలని, తగిన ఫీల్డ్ తనిఖీలను నిర్వహించాల్సిందిగా వైద్యాధికారులకు సూచించారు. మానవతా విలువలు మరవకుండా వైద్య సేవలు అందించాలని సూచించారు. రోగులకు సంబంధించిన అన్ని వివరాలను ఆన్‌లైన్‌లో సమయానికి అప్‌డేట్ చేయాల్సిందిగా అధికా రులను ఆదేశించారు. పిసి పిఎన్ డిటి చట్టం, అమ్మ రక్ష పోస్టర్లను సంబంధిత అధికారులతో కలిసి కలెక్టర్ ఆవిష్కరించారు. జిల్లా వైద్య, ఆరోగ్య శాఖాధికారి రాజేందర్, వైద్యులు గోపాల్ సింగ్, సురేష్, సరోజ, సునీల్, డయాగ్నొస్టిక్ సెంటర్లు, ల్యాబ్‌ల ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.



# రోస్టర్ ప్రకారమే ఎస్టీ ఉద్యోగులకు పదోన్నతులు

## జీఎం విజయ భాస్కర్ రెడ్డి



**రెబ్బెన, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
బెల్లంపల్లి ఏరియాలో అన్ని పదోన్నతులు రోస్టర్ ప్రకారమే జరుగుతున్నాయని బెల్లంపల్లి ఏరియా జనరల్ మేనేజర్ విజయభాస్కర్ రెడ్డి అన్నారు. ఎస్టీ రోస్టర్ రిజిస్టర్ వెరిఫికేషన్ కార్పొరేట్ కమిటీ సభ్యులు శుక్రవారం బెల్లంపల్లి ఏరియాలో పర్యటించారు. బెల్లంపల్లి ఏరియాలో విధులు నిర్వహిస్తున్న ఎస్టీ ఉద్యోగుల రోస్టర్‌ను కార్పొరేట్ చీఫ్ లైసెన్స్ అధికారి, ఇల్లందు ఏరియా జీఎంవి. కృష్ణయ్య తనిఖీ చేశారు. ఎస్టీఉద్యోగుల ఖాళీల భర్తీ, పదోన్నతులకు సంబంధించిన రికార్డులను క్షుణ్ణంగా పరిశీలించి సంతృప్తి వ్యక్తం చేశారు. జీఎం విజయభాస్కర్ రెడ్డి కమిటీ సభ్యులకు స్వాగతం పలికిన అనంతరం అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు. కార్యక్రమంలో బెల్లంపల్లి ఏరియా ఎస్వో -2 జీఎం రాజమల్లు, కమిటీ సభ్యులు ప్రెసిడెంట్ భాస్కరరావు ,ప్రధాన కార్యదర్శి నాగేశ్వరరావు ,వర్కింగ్ ప్రెసిడెంట్ పంతుల, ఏరియా లైసెన్స్ అధికారి శ్రీరాములు, ఏరియా పర్సనల్ మేనేజర్ రెడ్డి మల తిరుపతి, డీజీఎం ఉజ్వల్ కుమార్ బెహరా, సీనియర్ పర్సనల్ అధికారి శ్రీనివాస్, అర్చన పాల్గొన్నారు.

# ప్రొటోకాల్ పాటించని అధికారులను సస్పెండ్ చేయాలి

- ఆసిఫాబాద్ ఎమ్మెల్యే కోవ లక్ష్మి
- పార్టీ శ్రేణులతో కలిసి కలెక్టరేట్ ఎదుట నిరసన



**ఆసిఫాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
ప్రొటోకాల్ పాటించని అధికారులను వెంటనే సస్పెండ్ చేయాలని ఎమ్మె ల్యే కోవలక్ష్మి డిమాండ్ చేశారు. శుక్రవారం ఆసిఫాబాద్‌లో ప్రభుత్వం మంజూరు చేసిన ఇందిరమ్మ ఇళ్ల ఎంపికలో జరుగుతున్న అవకతవకలపై విచారణ జరిపించాలని కలెక్టర్ కార్యాలయం ఎదుట ధర్నాచేశారు. ఎమ్మెల్యే కోవ లక్ష్మి మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వంలో దోపిడీ, దగా, రౌడీ రాజకీయం ఎక్కువయ్యాయన్నారు. ప్రజా పాలనలో ప్రోటోకాల్ పాటించడం లేదని నియోజకవర్గ శాసనసభ్యులకు ఎలాంటి సమాచారం ఇవ్వకుండా కాంగ్రెస్‌కు సంబంధించిన నాయకులకు ఎలాంటి ప్రోటోకాల్ లేని వ్యక్తులకు ఇందిరమ్మ ఇళ్ల పత్రాలు, భూమి పూజ చేయించడం దుర్మార్గం అని విమర్శించారు. ప్రజలు అన్ని గమనిస్తున్నారని త్వరలోనే కాంగ్రెస్‌కు స్థానిక ఎన్నికల్లో సరైన గుణపాఠం చెప్తారని తెలిపారు. ప్రొటోకాల్ పాటించని అధికారులపై తక్షణమే చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. సింగిల్ విండో చైర్మన్‌లు అలీబిన్ అహ్మద్, సంజీవ్, సిర్పూర్ యు మాజీ జెడ్పీటీసీ కోవ అరుణ, నాయకులు రవీందర్, ఇంతియాజ్ లాలా, శ్రీధర్, పోచయ్య, అహ్మద్, నారాయణ, భీమేష్ పాల్గొన్నారు.

# పోడు రైతులకు మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప బాసట



**చింతలమానేపల్లి, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
పోడు భూములను నమ్ముకొని వ్యవసాయం చేస్తున్న రైతులను ఇబ్బందులకు గురిచేస్తే సహించేది లేదని మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప ఫారెస్ట్ అధికారులను హెచ్చరించారు. పోడు భూములలో వ్యవసాయ పనులను అటవిశాఖ అధికారులు అడ్డుకోవడంతో దిందా గ్రామంలో రైతులు చేపడుతున్న నిరసనకు శుక్రవారం మాజీ ఎమ్మెల్యే కోనేరు కోనప్ప మద్దతు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పోడు భూముల విషయంలో ఫారెస్ట్ అధికారులు వేదిస్తున్నారంటూ ఆరోపించారు. తాతల కాలం నుండి భూములను నమ్ముకుని జీవిస్తున్న పేద రైతులను ఇబ్బందులకు గురిచేస్తే ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ప్రభుత్వం స్పందించి చర్యలు తీసుకోవాలన్నారు. లేని పక్షంలో రైతుల పక్షాన పోరాటం చేస్తామని తెలిపారు. నాయకులు వెంకన్న, నజిం, రాజన్న, శ్రీను, బొర్కుటి సోమయ్య, డొకె నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# ఎస్సైని సన్మానించిన ప్రెస్‌క్లబ్ సభ్యులు

**జన్నారం, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
జన్నారం ఎస్సైగా విధులు నిర్వహించి బదిలీపై రామగుండం కమిషనరేట్‌కు వీఆర్‌గా బదిలీ అయిన రాజవర్ధన్, బదిలీపై అదే కమిషనరేట్ నుండి జన్నారం ఎస్సైగా బాధ్యతలు స్వీకరించిన జి.అనుషను మండల ప్రెస్‌క్లబ్ ఆధ్వర్యంలో శుక్రవారం విలేకరులు ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ప్రభుత్వానికి ప్రజలకు వారధిగా ఉండి సమాజానికి సమాచారం తెలియపరిచే నాలుగవ స్తంభం పాత్రి కేయులేనన్నారు. కార్యక్రమంలో ప్రెస్‌క్లబ్ అధ్యక్షుడు నరసయ్య, గౌరవాధ్యక్షులు కాంతయ్య, ఉపఉపాధ్యక్షులు మల్లేష్, కోశాధికారి చంద్రశేఖర్ ప్రచార కార్యదర్శి వెంకటయ్య, సత్యనారాయణ, సత్యం, రమేష్, శ్రీనివాస్, నరసయ్య, సుధీర్ అజ్మత్ ఖాన్ శివరామకృష్ణ, సతీష్ కుమార్, తదితరులు పాల్గొన్నారు.

# తాగునీటి సమస్య పరిష్కారం

**నిర్మల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
నిర్మల్‌లోని కబూతర్ కమాన్, గాంధీనగర్ గుట్ట ప్రాంతంలో సబ్ మర్సిబుల్ మరమ్మతులు దీర్ఘకాలంగా చేయకపోవడంతో నీటి సమస్యలు తలెత్తాయి. శుక్రవారం సాయంత్రం మున్సిపల్ సిబ్బంది సబ్ మెరిసిబుల్ మరమ్మతులు చేసి పైపుల ద్వారా నీళ్లను పారించారు. భూగర్భ జలాలు ఇంకిపోయి నీటి సమస్యలతో స్థానికులు అల్లాడుతున్నారు. స్థానిక యువ నాయకుడు సల్మాన్ శేఖ్ కమిషనర్‌కు ఇచ్చిన సమాచారం మేరకు సిబ్బంది అక్కడికి చేరుకొని మరమ్మతులు చేపట్టారు.



# చైల్డ్ పోర్న్ వీడియోలపై పోలీసులు ప్రత్యేక దృష్ట

## నిర్మల్ జిల్లా ఎస్పీ జానకి షర్మిల

**నిర్మల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
ఇటీవలి కాలంలో కొందరు వ్యక్తులు చైల్డ్ పోర్న్ వీడియోలు చూడటం, వాటిని సోషల్ మీడియాలో అప్‌లోడ్ చేయడం, వివిధ సోషల్ మీడియా ఖాతాలలో షేర్ చేయడం, ఫార్వార్డ్ చేయడం వంటి చట్టవిరుద్ధమైన చర్యలకు వారిపై ప్రత్యేక దృష్టి పెట్టినట్టు జిల్లా ఎస్పీ జానకి షర్మిల తెలిపారు శుక్రవారం జిల్లా ఎస్పీ జానకి మాట్లాడుతూ... ఇటువంటి



చర్యలు చట్టరీత్యా నేరమని, వీటిని ఎంత మాత్రం సహించేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా చైల్డ్ పోర్నోగ్రఫీ చూడటం లేదా గూగుల్‌లో వాటి కోసం వెతకడం వంటి చర్యలను జిల్లా పోలీస్ శాఖ తీవ్రంగా పరిగణిస్తుందని జిల్లా ఎస్పీ గారు స్పష్టం చేశారు. చైల్డ్ పోర్నో గ్రఫీ అనేది ఒక తీవ్రమైన నేరమని, దీనికి పాల్పడే వారిపై చట్ట ప్రకారం కఠినమైన పోక్సో కేసులు చేయబడతాయని హెచ్చరించారు. పోర్న్ వీడియోలు చూడటం, వాటిని తయారు చేయడం, పంపిణీ చేయడం, ప్రచారం చేయడం వంటి కార్యకలాపాలు సమాజంలో అసభ్యతను వ్యాప్తి చేయడమే కాకుండా, మహిళలు, పిల్లల గౌరవాన్ని దిగజారుస్తాయన్నారు. జిల్లాలో ఇలాంటి చర్యలకు పాల్పడుతున్న వారిపై జిల్లా ఐటీ నిపుణులు ద్వారా నిందితులను గుర్తించి, ఇదివరకే వారిపై తగిన కేసులు నమోదు చేయడం జరిగిందని తెలిపారు. ప్రజలందరూ ఇటువంటి చట్టవిరుద్ధమైన కార్యకలాపాలకు దూరంగా ఉండాలని విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా యువత సోషల్ మీడియాను బాధ్యతాయుతంగా ఉపయోగించాలన్నారు. ఎవరైనా ఇటువంటి కార్యకలాపాలకు పాల్పడినట్లు గుర్తిస్తే, 8712659599కు సమాచారం అందించాలని వారి వివరాలు గోప్యంగా ఉంచుతామన్నారు.

# విద్యార్థులకు రుచికరమైన భోజనం అందించాలి

నిర్మల్ జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు

నిర్మల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)
కేజీబీవీ పాఠశాలలో చదువుతున్న విద్యార్థులకు మెనూ ప్రకారం భోజనం అందించాలని జిల్లా విద్యాశాఖ అధికారి రామారావు అన్నారు. శుక్రవారం సోని కేజీబీవీ పాఠశాలలో మధ్యాహ్న భోజనం కార్మికులకు నిర్వహిస్తున్న శిక్షణ తరగతులను ప్రారంభించి మాట్లాడారు. విద్యార్థులకు రుచికరమైన, పౌష్టిక ఆహారాన్ని అందించాలని, వారి విద్యా ప్రగతికి తోడ్పాడాలని సూచించారు. అందుకు వంట సిబ్బంది సరైన జాగ్రత్తలు పాటిస్తూ, నాణ్యమైన సరుకులతో రుచికరంగా వండి, వడ్డించాలని తెలియజేశారు. ఇందుకోసం హైదరాబాదులో ఒకరోజు శిక్షణ తీసుకొని వచ్చిన డీఆర్పీలు చెప్పే అంశాలను జాగ్రత్తగా విని సరైన ప్రమాణాలను పాటిస్తూ ఎస్ఓపి ప్రకారం, నూతన మెనూ ప్రకారం వంటలు వండి విద్యార్థులకు అందించాలని తెలిపారు. ఆరోగ్యమే మహాభాగ్యమని, విద్యార్థులకు అన్ని పోషకాలకుతో కూడిన నాణ్యమైన తాజా కూరగాయలు, సరుకులతో వంటకాలను రుచికరంగా వండి విద్యార్థులకు అందించాలని, వారి ఆరోగ్యాన్ని కాపాడుతూ, విద్యార్థులు చదువులోనూ ముందుండేలా ఉపాధ్యాయులు దోహదపడాలని ఆయన సూచించారు.




## పొన్నారంలో బడిబాట



మందమర్రి, జూన్ 6 (ప్రభాత సమాచారం)
మందమర్రి మండలంలోని పొన్నారం గ్రామంలో బడిబాట కార్యక్రమంలో భాగంగా నూతన విద్యార్థులను ప్రభుత్వ పాఠశాలల్లో చేర్పించారు. శుక్రవారం గ్రామంలో నిర్వహించిన బడిబాట కార్యక్రమంలో ప్రభుత్వ పాఠశాలలో కల్పిస్తున్న సౌకర్యాలు గ్రామస్థులకు వివరించారు. ఈ సందర్భంగా మండల విద్యాధికారి దత్తు మూర్తి మాట్లాడుతూ ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులకు అన్ని రకాల సౌకర్యాలు ప్రభుత్వం ఉచితంగా అందిస్తుందన్నారు. పాఠ్యపుస్తకాలతో పాటు, ఏకరూప దుస్తులు, మధ్యాహ్న భోజనం ఉచితంగా అందిస్తుందన్నారు. ఈ సందర్భంగా పది మంది విద్యార్థులు ప్రభుత్వ పాఠశాలల్లో చేరారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు శ్రీనివాస్, గ్రామ కార్యదర్శి హరీష్, అంగన్వాడీ టీచర్ సునీత,ఫీల్డ్ అసిస్టెంట్ సంఘం జిల్లా గౌరవ అధ్యక్షులు ఈద లింగయ్య, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బడిబాటను విజయవంతం చేద్దాం



ముథోల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)
ప్రభుత్వ పాఠశాలలో విద్యార్థులను చేర్పి బడిబాటను విజయవంతం చేయాలని ముథోల్ ఎమ్మెల్యే రామారావు పటేల్ పిలుపునిచ్చారు. మండలంలోని మహాగాం గ్రామం పాఠశాల ఆవరణలో శుక్రవారం బడిబాట కార్యక్రమాన్ని ప్రారంభించారు. పేద విద్యార్థులకు పాఠశాలలో మౌలికసదుపాయాలతో పాటు నాణ్యమైన విద్యను ప్రభుత్వం అందిస్తుందన్నారు. అలాగే పాఠ్య పుస్తకాలను నోటు పుస్తకాలను అందించడంతోపాటు మధ్యాహ్న భోజనం ఇస్తుందన్నారు. తల్లిదండ్రులు అనవసరమైన అపోహలతో అధిక ఫీజులను భరిస్తూ ప్రభుత్వ పాఠశాలకు తమ పిల్లలను పంపించి ఇబ్బంది పడవద్దని ఇతవు పలికారు. ఈ కార్యక్రమంలో నాయకులు ఉపాధ్యాయులు పోషకులు పాల్గొన్నారు.

## శక్తి అభియాన్ సమావేశానికి హాజరైన ఆత్రం సుగుణ

ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)
హైదరాబాద్‌లోని గాంధీ భవన్‌లో శుక్రవారం రాష్ట్ర కాంగ్రెస్ ఇంచార్జి మీనాక్షి నటరాజన్ అధ్యక్షతన శక్తి అభియాన్, ఇందిరా ఫెలోషిప్ సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆ పార్టీ ఆదిలాబాద్ పార్లమెంట్ ఇంచార్జ్ ఆత్రం సుగుణ హాజరయ్యారు. దేశ జనాభాలో 50 శాతం మంది ఉన్న మహిళలకు మెరుగైన విద్య, ఉద్యోగ అవకాశాలతో పాటు వివిధ అంశాలపై మహిళా అభివృద్ధి కోసం శక్తి అభియాన్‌ను కాంగ్రెస్ పార్టీ ప్రారంభించిందని సుగుణ అన్నారు.



# సాగులో ఎరువుల వాడకాన్ని తగ్గించాలి



ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)
వానకాలంలో సాగు చేసే పంటలకు రైతులు ఎరువుల వాడకాన్ని తగ్గించాలని ప్రొఫెసర్ జయశంకర్ అగ్రికల్చర్ యూనివర్సిటీ ఆదిలాబాద్ పరిశోధన కేంద్రం శాస్త్రవేత్తలు సూచించారు. ఆదిలాబాద్ కృషి విజ్ఞాన కేంద్రం ఆధ్వర్యంలో తలమడుగు మండలంలోని కుచలాపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా శాస్త్రవేత్తలు డాక్టర్ కె రాజశేఖర్, డాక్టర్ జి.శివ చరణ్ మాట్లాడుతూ వ్యవసాయంలో ప్రస్తుత పరిస్థితులలో విత్తన మొలక శాతాన్ని గమనించడం, విత్తన రసీదును భద్రపరుచుకోవాలని సూచించారు. ఎరువుల సమత స్థితిని పాటించడంతో పాటు సాగుకు విచక్షణారహితంగా పురుగు మందులు వాడకపోవడం, సమగ్ర సస్య రక్షణ పద్ధతులు పాటించడం, సమీకృత వ్యవ సాయం, సేంద్రియ వ్యవసాయం, పంట మార్పి డి, చెట్లు నాటడం గురించి రైతులకు వివరించారు. ఈ కార్య క్రమంలో మండల పశువైద్యాధికారి లావణ్య, మండల వ్యవసాయ విస్తరణ అధికారి సతీష్ రైతులు పాల్గొన్నారు. కార్యక్ర మంలో మాజీ ఎంపీపీ రాజేశ్వర్, రైతులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## బాసరలో భక్తుల రద్దీ



ముథోల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)
బాసర జ్ఞానసరస్వతి దేవాలయంలో శుక్రవారం భక్తులు పోటెత్తారు. ఈనెల 12 నుంచి పాఠశాలలు ప్రారంభ మవుతున్న నేపథ్యంలో పిల్లలను అక్షరాభ్యాసం చేసుకు న్నందుకు పెద్ద సంఖ్యలో తరలివచ్చారు. తెలుగు రాష్ట్రాలతో పాటు మహా రాష్ట్ర నుండి పెద్ద సంఖ్యలో తమ పిల్లలను అక్షరాభ్యాసం చేయించుకునేందుకు తరలి రావడంతో ఆలయ ప్రాంగణం, పుష్కరఘాట్లు భక్తులతో కిటకిటలాడాయి. సామూహిక అక్షరాభ్యాస కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులకు ఎలాంటి ఇబ్బంది కలగకుండా పోలీస్ బందోబస్తు ఏర్పాటు చేసింది.

## నిజాయతీ ఉద్యోగులకు సన్మానం

ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)
ఇటీవల బస్సులో బ్యాగ్ మర్చిపోయిన ప్రయాణికురాలికి నిజాయతీగా తిరిగి అందించిన ఆదిలాబాద్ డిపోకు చెందిన ఇద్దరు ఉద్యోగులను ఆర్టీసీ ఎండీ వీసీ సజ్జనార్ సన్మానించారు. ఇటీవల నిర్మల్-ఆదిలాబాద్ ఎక్స్‌ప్రెస్ బస్సులో ప్రయాణించిన అక్రమ్ బేగ్ తన బ్యాగును బస్సులో మర్చిపోయింది. గమనించిన కండక్టర్ వీ.రమణ డ్రైవర్ ఎం. గులాబ్ డిపో అధికారులకు సమాచారం అందించడంతో తిరిగి ప్రయాణికురాలికి అప్పగించారు. బంగారం, ఫోన్, నగదు ఉన్నట్లు బాధితురాలు పేర్కొంది. నిజాయతీ చాటుకున్న వారిని ఎండీ సజ్జనార్ అభినందించారు.



# విగ్రహ ప్రతిష్టలో ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

ఖానాపూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)
ఖానాపూర్ మండలంలోని గోసంపల్లి తండా గ్రామంలో నూతనంగా నిర్మించిన జగదాంబ మాత, సంత్ శ్రీ సేవాలాల్ మహారాజ్ ఆలయంలో విగ్రహ ప్రతిష్టాపన కార్యక్రమంలో శుక్రవారం ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా దేవాలయంలో ఆయన ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం ఆలయాల అభివృద్ధికి కట్టుబడి ఉందన్నారు. విగ్రహ ప్రతిష్టాపనలో పాల్గొనడం సంతోషంగా ఉందన్నారు. కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.



## ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నియామక పత్రాలు పంపిణీ



బెల్లంపల్లి, జూన్ 6 (ప్రభాత సమాచారం)
ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారులకు నియామక పత్రాలను బెల్లంపల్లి మండలం చాకపల్లి గ్రామంలో మాజీ జెడ్పిటిసి రామచందర్ శుక్రవారం పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎమ్మెల్యే వినోద్ సూచనల మేరకు నియామక పత్రాలను పంపిణీ చేసినట్లు ఆయన వెల్లడించారు.కార్యక్రమంలో చాకేపల్లి ఇందిరమ్మ కమిటీ సభ్యులు మరియు కారుకురి రాంచెందర్, చాకేపల్లి సెక్రెటరీ టపాస్ కుమార్ మరియు హౌసింగ్ ఏఈ, బత్తుల రవి, ఎంబడి సురేష్ , నలిమెల కృష్ణ స్వామి, చదువుల రాజయ్య, దుర్గం రాజయ్య, కందుల సత్యనారాయణ, జునుగురుజోగయ్య, మార్త బాపు, నలిమెల తిరపతి, బియ్యాల గణేష్, మెరుగు వెంకటేష్, జంబి వెంకటి జక్కం రాజయ్య, పనాస శ్రీనివాస్, జాడ నాదం, ముడిమడుగుల ప్రశాంత్, జునుగురు పోశం, గోగర్ల శేఖర్ మరియు కాంగ్రెస్ పార్టీ నాయకులు మరియు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మీనాక్షి నటరాజన్‌ను కలిసిన అల్లూరి కృష్ణవేణి

నిర్మల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)
ఏఐసీసీ ప్రధాన కార్యదర్శి, తెలంగాణ రాష్ట్ర ఇంచార్జీ మీనాక్షీ నటరాజన్‌ను నిర్మల్‌కు చెందిన మహిళా కాంగ్రెస్ నేత అల్లూరి కృష్ణవేణి శుక్రవారం కలిశారు. ఆదిలాబాద్ పార్లమెంటు, నిర్మల్ జిల్లా తాజా రాజకీయ పరిస్థితుల గురించి అలాగే మహిళా సాధికారత రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో మహిళల పాత్ర, గెలుపు కోసం ఎలాంటి ప్రణాళికలతో ముందుకు వెళ్లాలి అనే విషయాల గురించి తెలంగాణ రాష్ట్ర మహిళా కాంగ్రెస్ ఉపాధ్యక్షురాలు, ఇందిరా ఫెలోషిప్ జోనల్ బాధ్యురాలు అల్లూరి కృష్ణవేణి, అదిలాబాద్ పార్లమెంటు కాంగ్రెస్ పార్టీ ఎంపీ అభ్యర్థి ఆత్రం సుగుణ, నిర్మల్ నియోజకవర్గ జనరల్ సెక్రటరీ ఎంబరి సౌమ్య, నిర్మల్ పట్టణ మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు వాసవి, సోన్ మండల మహిళా కాంగ్రెస్ అధ్యక్షురాలు రేఖ పాల్గొన్నారు.





- ముగిసిన 'మైలారపు' 30ఏళ్ల ఉద్యమ ప్రస్థానం
- బీజాపూర్ ఎన్‌కౌంటర్‌లో మృతి ■ మూగబోయిన పొచ్చెర గ్రామం
- మూడు దశాబ్దాలుగా అజ్ఞాతంలోనే అడెల్లు ■ 'కగార్' పేరిట కేంద్రం ఆపరేషన్
- మృతదేహం అప్పగించాలంటున్న కుంటుబ సభ్యులు, గ్రామస్తులు
- మృతదేహాన్ని పంపిస్తే అంత్యక్రియలను నిర్వహించి రుణం తీర్చుకుంటాం
- అడెల్లు సోదరుడు మైలారపు సీతారాం, కుటుంబ సభ్యులు, గ్రామస్తులు

## ఆగిన ఉద్యమ ఊపిరి..

# అస్తమించిన 'అడెల్లు'

■ ప్రభాత సమాచారం, ప్రత్యేక ప్రతినిధి



మావోయిస్టులకు మరో ఎదురుదెబ్బ తగిలింది. మూడు దశాబ్దాల ఉద్యమ కెరటం నింగికెగిసింది. నూనుగు మీసాల ప్రాయంలో అడవిబాట పట్టి విప్లవోద్యమంలో అంచెలంచెలుగా ఎదిగిన ఆ గొంతు శాశ్వతంగా మూగబోయింది. మావోయిస్టు రాష్ట్ర కమిటీ సభ్యుడు, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల డివిజన్ ఇంచార్జీ మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్(53) ప్రస్థానం ముగిసింది. ఛత్తీస్‌గడ్ రాష్ట్రంలోని బీజాపూర్ జిల్లా నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో అడెల్లు మృతిచెందాడు. ఉదయం నుంచి మావోయిస్టులు, భద్రతా బలగాల మధ్య జరిగిన కాల్పుల్లో తుదిశ్వాస విడిచాడు. బాల్యం నుంచి అభ్యుదయ భావాలు కలిగిన అడెల్లు మరణ వార్త జిల్లాలోని పొచ్చెర గ్రామం ఒక్కసారిగా మూగబోయింది. 30 ఏళ్ల క్రితం జ్ఞాపకాలను ఆ ఊరు గ్రామస్తులు గుర్తు చేసుకున్నారు.

### ఇదీ అడెల్లు ప్రస్థానం..

అడెల్లు స్వస్థలం ఆదిలాబాద్ జిల్లా బోథ్ మండలంలోని పొచ్చెర. తల్లిదండ్రులు పోతన్న-పోషవ్వకు నలుగురు సంతానం. పెద్ద అడెల్లు, సీతారాం, అడెల్లు, చిన్న అడెల్లు. తల్లి దండ్రులు కొన్నేళ్ల క్రితం మృతిచెందారు. దున్నేవాడిదే భూమి నినాదం, పేదరికం అడెల్లును నక్సలిజం వైపు నడిపించింది. పేదకుటుంబంలో పుట్టిన ఆయనను 1989లో జరిగిన భూపోరాటం ఆకర్షించింది. అడెల్లు చిన్నప్పటి నుంచి తల్లిదండ్రులుతో కలిసి కూలీ పనులకు వెళ్తుండేవాడు. భూస్వాముల పెత్తందారీతనాన్ని ప్రశ్నించేవాడు.

### విద్యాభ్యాసం..

బోథ్ మండల కేంద్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో పదో తరగతి వరకు చదివాడు. 1989లో నిర్మల్లోని ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ఇంటర్ పూర్తి చేశాడు. నిర్మల్లో డిగ్రీ చదువుతున్న రోజుల్లో విప్లవ సిద్ధాంతాలకు ఆకర్షితుడై రాడికల్ స్టూడెంట్ యూనియన్లో చేరాడు.

### రాడికల్ నుంచి దళంలోకి..

రాడికల్ స్టూడెంట్ యూనియన్లో చురుగ్గా పాల్గొనేవాడు. అధ్యక్షుడిగా పనిచేశాడు. గ్రామాల్లో ప్రజలను చైతన్యపరిచాడు. 1995 ప్రాంతంలో నక్సలైటుగా మారి దళంలోకి ప్రవేశించాడు. మొదట బోథ్ దళ సభ్యుడిగా పని చేసిన ఆయన ఇంద్రవెల్లి డిప్యూటీ కమాండర్ స్థాయికి ఎదిగాడు. అక్కడి నుంచి ఛత్తీస్‌గడ్ దండకారణ్యంలోకి వెళ్లాడు. ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాపై పూర్తిస్థాయి పట్టు సాధించాడు. రాష్ట్ర కమిటీ సభ్యుడిగా, కుమురంభీం ఆసిఫాబాద్, మంచిర్యాల డివిజన్ కమిటీకి సారథ్యం వహిస్తూ.. కరోనా సమయంలో ఉమ్మడి జిల్లాలో రిక్రూట్మెంట్ బాధ్యతలు చేపట్టినట్లు సమాచారం. గతంలో అడెల్లు దళాన్ని పట్టుకోవడమే లక్ష్యంగా పోలీస్ బలగాలు ఉమ్మడి జిల్లాలోని తిర్యాణి, మంగి, బోథ్, పెంబి, ఖానాపూర్, మామడ ప్రాంతాల్లో జల్లెడ పట్టినా ఆచూకీ లభ్యం కాలేదు. పలుమార్లు చిక్కినట్టే చిక్కి తప్పించుకున్నట్లు వినికిడి. 2020 సెప్టెంబర్ 19న కదంబ అడవుల్లో పోలీసులు, మావోయిస్టులకు జరిగిన ఎన్ కౌంటర్‌లో అడెల్లు తృటిలో తప్పించుకున్నాడు. ప్రస్తుతం అడెల్లుపై రూ.25 లక్షల రివార్డు ఉంది.

### దళంలోనే లింగవ్వతో వివాహం..

అడెల్లు దళంలో చేరిన సందర్భంలోనే నిర్మల్ జిల్లా కడెం మండలం లక్ష్మీసాగర్ గ్రామానికి చెందిన కం తి లింగవ్వతో వివాహం జరిగింది. అప్పటికే లింగవ్వ దళంలో ఉన్నారు. ఆమె జిల్లా కమిటీ సభ్యురాలిగా కీలకంగా వ్యవహరించారు. మంగీ ప్రాంతంలో ఎక్కువగా రిక్రూట్మెంట్ చేసినట్లు తెలుస్తోంది. 2022 డిసెంబర్‌లో మహారాష్ట్ర, చత్తీస్గఢ్ సరిహద్దుల్లో జరిగిన ఎన్‌కౌంటర్‌లో ఆమె మృతి చెందారు. అప్పటి నుంచి అడెల్లు చత్తీస్గఢ్ దండ కారణ్యంలోకి వెళ్లారని తెలుస్తోంది.







మూడు దశాబ్దాలుగా అజ్ఞాతంలోనే.. మూడుదశాబ్దాలుగా అజ్ఞాతానికే పరిమితమైన అడెల్లు ఒక్కసారి కూడా ఇంటి ముఖం చూడలేదని కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. 30 ఏళ్ల క్రితం చూసిన ముఖమే ఇప్పటికీ తమ కళ్లల్లో మెదులుతున్నట్లు చెబుతున్నారు. అమ్మానాన్న ఇప్పటికే లోకం విడిచారని, అడెల్లు అజ్ఞాతం వీడి రావాలని ఆయన సోదరులు, కుటుంబ సభ్యులు ఇటీవల కోరారు. ఎన్‌కౌంటర్ జరిగిన ప్రతీసారి ఏ వార్త వినాల్సి వస్తోందోనని వారు ఆందోళన చెందుతూ వచ్చారు. అడెల్లు దళంలోకి వెళ్లిన తరువాత తాము గ్రామాన్ని వదిలాల్సి వచ్చిందని, ప్రతిరోజు ఎవరో ఒకరు వచ్చి ఇబ్బంది పెట్టేవారన్నారు. పదేళ్ల నుంచి మళ్లీ గ్రామంలోనే ఉంటున్నామని వెల్లడించారు. ఇంతలోనే అడెల్లు ఎన్‌కౌంటర్‌లో మృతి చెందాడన్న వార్త తెలుసుకున్న కుటుంబ సభ్యులు విషాదంలో మునిగిపోయారు.

### ఎట్లున్నడో అనుకునేలోపే ఊహించని వార్త...

'మావో'ల ఏరివేత లక్ష్యంగా కేంద్రం ఆపరేషన్ కగార్ పేరిట అడవుల్లో కూంబింగ్ షురూ చేసింది. ఎన్‌కౌంటర్‌లలో మావోయిస్టులు మృతి తరుణంలో అడెల్లు ఎక్కడున్నాడో.. ఎలా ఉన్నాడోనని కుటుంబ సభ్యులు ఆందోళన చెందారు. ఈ నేపథ్యంలో ఆయన మరణ వార్త వారి గుండెను చెరువు చేసింది. చివరి చూపు కోసం మృతదేహాన్ని అప్పగించాలని కుటుంబీకులు, గ్రామస్తులు కోరుతున్నారు.

### చివరి చూపు చూడాలని ఉంది...

నా తమ్ముడు అడెల్లును చివరి చూపు చూడాలని ఉంది. చిన్నతనంలో ద ళంలోకి వెళ్లాడు. ప్రజల కోసమే పని చేశాడు. ఇంతకాలం ఎక్కడున్నా బతికే ఉన్నాడనే ఆశ ఉండేది. ఇప్పటికి దాదాపు 30 ఏళ్లు దాటింది చూసి. మృతదేహాన్ని అప్పగించాలని కోరుతున్నా.

**– మైలారపు సీతారం, అడెల్లు సోదరుడు, పొచ్చెర**

### చివరిగా ఒక్కసారి చూసుకుంటాం..



ఛత్తీస్‌ఘడ్ రాష్ట్రంలోని బీజాపూర్ నేషనల్ పార్క్ అటవీ ప్రాంతంలో శుక్రవారం జరిగిన ఎన్‌కౌంటర్‌లో బోథ్ మండలంలోని పొచ్చెర గ్రామానికి చెందిన మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందడంతో గ్రామంలో విషాదఛాయలు అలుముకున్నాయి. మైలారపు అడెల్లు సోదరుడు మైలారపు సీతారాం మాట్లాడుతూ అడవి బాట పుట్టినప్పటి నుండి ఇప్పటివరకు ఇంటికి రాలేదని అన్నారు. సోషల్ మీడియాలో మైలారపు అడెల్లు మృతి చెందినట్లు వార్తలు రావడంతో గ్రామస్తులు మృతుడి సోదరుడి ఇంటికి వెళ్లి జరిగిన సంఘటన గురించి తెలిపారు. తెలంగాణ రాష్ట్ర కమిటీ సభ్యుడు మైలారపు అడెల్లు అలియాస్ భాస్కర్ మృతి చెందినట్లు తెలియడంతో ఆయన సోదరుడు మైలారపు సీతారాం మాట్లాడుతూ.. మేము వ్యవసాయ కూలీ పనులు చేసుకుంటూ జీవనం సాగిస్తున్నామని అన్నారు. మా వద్ద డబ్బులు లేవని ప్రభుత్వం మృత దేహాన్ని పంపిస్తే అంత్యక్రియలను ఇక్కడే నిర్వహించి రుణం తీర్చుకుంటామన్నారు. అంతేగాకుండా ఎన్‌కౌంటర్‌లో మృతి చెందిన ఫొటోను చూసిన కుటుంబ సభ్యులు ఎన్‌కౌంటర్ నిజంగా జరిగిందా లేక పట్టుకుని వచ్చి కాల్చి చంపారేమో అన్న అనుమానాన్ని వ్యక్తం పరిచారు.

### మా తమ్ముడు చాలా తెలివి మంతుడు..

మా తమ్ముడు అడెల్లు చదువులో చాలా తెలి విమంతుడు. అప్ప రైల్వేలో ఉద్యోగం వచ్చింది. ముప్పై ఏళ్ల క్రితం దళలోకి వెళ్లాడు. అప్పటి నుంచి చూడలేదు. ఎక్కడ ఉన్నాడో.. ఎలా ఉన్నాడో తెలియడం లేదు. ఒక్కసారైనా కనిపించకపోతాడా అన్న నమ్మకంతో ఉన్నాం. ఎక్కడ ఎన్ కౌంటర్ జరిగినా ఏ వార్త వినాలో అని మాకు భయమేస్తుంది. లొంగిపోవాలని కోరుకున్నాం.. కానీ అంతలోనే ఈ వార్త వినాల్సి వచ్చింది.

**– మైలారపు పెద్ద అడెల్లు (అడెల్లు సోదరుడు)**



# ఉమ్మడి జిల్లాలో ప్రారంభమైన బడిబాట

**నిర్మల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

జిల్లా విద్యాశాఖ ఆధ్వర్యంలో శుక్రవారం జిల్లా వ్యాప్తంగా ప్రొఫెసర్ జయశంకర్ బడిబాట కార్యక్రమాన్ని నిర్వహించారు. జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలలో చదువులు చెప్పే ప్రధానోపాధ్యాయులు ఉపాధ్యాయులు ఆయా గ్రామాల్లో ఇంటింటికి తిరిగి బడి పిల్లలను గుర్తించి బడికి పంపాలని తల్లి దండ్రులకు విజ్ఞప్తి చేశారు. ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధన నాణ్యతగా ఉంటుందని విద్యార్థులకు ఉచిత పుస్తకాలు నోట్బుక్కులు స్కూల్ డ్రెస్సులు అందిస్తున్నామన్నారు. ప్రైవేటు పాఠశాల విధిగా విద్యాబోధన నిర్వహిస్తున్నందున పిల్లలను సరికారు బడికే పంపాలని ఉపాధ్యాయులు కోరారు. ఆయా గ్రామాల్లో ర్యాలీ నిర్వహించి పాఠశాలలో పోషకుల సమావేశం నిర్వహించి చదువు యొక్క ప్రాధాన్యతను వివరించారు. ఈ బడిబాట కార్యక్రమంలో ఎమ్మెల్యే రామారావు పటేల్, కడెం ఖానాపూర్‌లో డిఇఓ రామారావు ఆయా మండలాల్లో ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

**కన్నెపల్లి మండల కేంద్రంలో...**

**కన్నెపల్లి :** జిల్లా పరిషత్ హైస్కూల్ కన్నెపల్లిలో శుక్రవారం "బడి బాట" కార్యక్రమాన్ని నిర్వహించారు. విద్యా సంవత్సరం ప్రారంభానికి ముందు విద్యార్థులలో చైతన్యం నింపుతూ, పాఠశాలపై మమకారం పెంపొందించే ఉద్దేశంతో ఈ కార్యక్రమం నిర్వహించారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో విద్యా బోధనతో పాటు నాణ్యమైన భోజనం, వసతి వంటి సౌకర్యాలు కల్పిస్తున్నట్లు వివరిస్తున్నారు. కార్యక్రమానికి పాఠ శాల ప్రధానోపాధ్యాయులు కజ్జం రమేష్ నేతృత్వం వహిం చారు. ఉపాధ్యాయులు, తల్లిదండ్రులు, గ్రామ పెద్దలు, విద్యార్థులు పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.







## రైతులు శాస్త్రవేత్తల సూచనలు పాటించాలి

**తాండూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

కృషి విజ్ఞాన కేంద్రం బెల్లంపల్లి (కేవీకే) శాస్త్రవేత్తలు శుక్రవారం తాండూరు మండలంలోని ద్వారకాపూర్ గ్రామంలో రైతు ముంగిట్లో శాస్త్రవేత్తలు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఇందులో భాగంగా వ్యవసాయంలో నూతన విధానాలు, ఎరువులు, రసాయనాలు, నీటి వినియోగాన్ని వివరించారు. భూసార పరిరక్షణ, పంట మార్పిడి, మార్కెటింగ్, వివిధ తోటల పెంపకం, తదితర అంశాలపై రైతులకు అవగాహన కల్పించారు. శాస్త్రవేత్తలు డాక్టర్ స్రవంతి, నగరాజు, బెల్లంపల్లి ఏడీఏ రాజనరేందర్ మాట్లాడుతూ ఎరువులను అధికంగా వాడితే భూసారం తగ్గి పంటల దిగుబడి తగ్గుతుందన్నారు. కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి సుష్మ పాల్గొన్నారు.

## కార్యదర్శి మృతికి సంతాపం

**కోటపల్లి, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

భీమారం గ్రామ పంచాయతీ కార్యదర్శి కృష్ణమూర్తి ఆకస్మిక మరణం పట్ల కోటపల్లి మండల అధికారులు, పంచాయతీ కార్యదర్శులు సంతాపం ప్రకటించారు. మండల ప్రజా పరిషత్ కార్యాలయంలో నిర్వహించిన సమావేశంలో కృష్ణ మూర్తి ఫొటోకు నివాళులు అర్పించి మౌనం పాటించారు. పంచాయతీ కార్యదర్శిగా కృష్ణ చేసిన సేవలను కొనియాడారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో లక్ష్మయ్య, ఏపీవో వెంకటేశ్వర్లు, పంచాయతీకార్యదర్శులు, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.



## సంఘం భవనం ఆధునీకరణకు కృషి చేస్తా

**మందమర్రి, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

పట్టణంలోని మార్కెట్ ఏరియా పద్మశాలి సంఘం భవన ఆధునీకరణతో పాటు, పద్మశాలి యువతకు ఉపాధి కల్పించేందుకు తన వంతు కృషి చేస్తానని పద్మశాలి సంఘం అధ్యక్ష బరిలో నిలిచిన బత్తుల సతీష్ బాబు స్పష్టం చేశారు. శుక్రవారం ఎన్నికల ప్రచారంలో భాగంగా పద్మశాలి కుల బంధువుల ఇంటింటికి తిరిగి తనకు మద్దతు ప్రకటించాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పద్మశాలి యువతీ యువకుల వివాహాల కోసం వివాహ పరిచయ వేదిక ఏర్పాటుకు కృషి చేస్తానని, మార్కండేయ ఆలయం నిర్మాణానికి, సంఘం అభివృద్ధికి ఆర్థిక వనరులను సమకూరుస్తానని తెలిపారు. సంఘానికి ప్రభుత్వం నుండి నిధులు తీసుకు రావడంతో పాటు ప్రతి కుల సభ్యునికి గుర్తింపు కార్డు మంజూరు చేయించి ప్రమాదంలో గాయపడ్డ వారికి, మరణించిన వారికి ఆర్థిక సాయం అందిం చేలా కృషి చేస్తానన్నారు. ప్రతి సంవత్సరం మార్కండేయ జయంతి నిర్వహణతో పాటు, కొండా లక్ష్మణ్ బాపూజీ జయంతి, వర్ధంతి వేడుకలను ఘనంగా నిర్వహించడంతో పాటు జాతీయ పండుగలను ఘనంగా నిర్వహిస్తామన్నారు. కులస్తుల కుటుంబ తగాదాలను సంఘంలోనే పరిష్కరించేలా తనవంతు కృషి చేస్తానన్నారు. తనను ఆదరించి 15న జరగనున్న ఎన్నికల్లో మార్కండేయ స్వామి గుర్తుపై ఓటు వేసి తనను అత్యధిక మెజారిటీతో గెలిపించాలన్నారు.



## శాంతిభద్రల పరిరక్షణకే ఫ్లాగా మార్చ్



**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రజల్లో పోలీసులపై నమ్మకం పెంపొందించేందుకే ఫ్లాగ్ మార్చ్ నిర్వహించినట్లు ఎస్పీ అఖిల్ మహాజన్ అన్నారు. బక్రీద్ సందర్భంగా 300 మంది పోలీసు సిబ్బందితో శుక్ర వారం సాయంత్రం జిల్లా కేంద్రంలో ఫ్లాగ్‌మార్చ్ చేపట్టారు. శాంతినగర్, బొక్కలగూడ, మహాలక్ష్మివాడ, క్రాంతినగర్, ఖానాపూర్‌లో ర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ.. బక్రీద్‌ను శాంతియుతంగా జరుపుకోవాలన్నారు. అన్నివర్గాల ప్రజలు కలిసిమెలిసి పండుగలు నిర్వహించుకోవాలని సూచించారు. ఎస్పీ వెంట డీఎస్పీలు ఎల్.జీవన్రెడ్డి, పోతారం శ్రీనివాస్, వన్డేన్, టూటౌన్ సీఐలు సునిల్ కుమార్, కరుణాకర్ రావు తదితరులు ఉన్నారు.

## గంజాయిపై ఉక్కు పాదం

### ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్

**ఉట్నూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**



ఉట్నూర్ పోలీస్ డివిజన్ పరిధిలో గంజాయిపై ఉక్కు పాదం మోపుతున్నట్లు ఉట్నూర్ ఏఎస్పీ కాజల్ సింగ్ శుక్రవారం ఒక ప్రకటనలో తెలిపారు. గంజాయి మాదకద్ర వ్యాలను సబ్ డివిజనల్ పరిధిలో పూర్తిగా రూపుమాపాలనే దిశగా సబ్ డివిజనల్ పోలీస్ యంత్రం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఆదేశాల వరకు పూర్తి సంసిద్ధమై క్రిత నిశ్చయంతో విధులను నిర్వర్తిస్తుందన్నారు. సబ్ డివిజనల్ పరిధిలో గంజాయి పండించిన, అమ్మిన, వ్యాపారం చేసిన సేవించిన వారిపై కఠిన చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ఇప్పటి వరకు సబ్ డివిజనల్ పరిధిలో గత ఐదు నెలలలో 23 కేసులను నమోదు చేయడం జరిగిందని, అందులో దాదాపు 50 మందిని అరెస్టు చేసి జైలుకు పంపడం జరిగిందని తెలిపారు. ఎట్టి పరిస్థితుల్లో గంజాయి సాగు చేసిన, సరఫరా చేయకుండా కట్టుదిట్టమైన చర్యలను తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇప్పటి వరకు గంజాయి రవాణా చేస్తున్న సుమారుగా 18 కిలోల డ్రై గంజాయి, 200 గంజాయి మొక్కలను స్వాధీనం చేసుకోవడం జరిగిందని తెలిపారు. గంజాయి పండించే వారిపై ప్రభుత్వ పథకాలు రాకుండా సంబంధిత అధికారులకు సిఫార్సు చేస్తున్నట్లు తెలిపారు. గంజాయి పై ఎలాంటి సమాచారం ఉన్న 8712659935 నెంబర్‌కు సంప్రదించాలని సమాచారం అందించిన వారి వివరాలు గోప్యంగా ఉంచబడతాయని తెలిపారు. ప్రజలు గంజాయి వల్ల జీవితాలను నాశనం చేసుకుంటున్నారని యువత భవిష్యత్తును నాశనం చేసుకుంటున్నారనే విషయాన్ని గమనించి గంజాయి మాదగ ద్రవ్యాలకు దూరంగా ఉండాలని సూచించారు. ఎట్టి పరిస్థితుల్లోనూ గంజాయి రవాణా, వ్యాపారం, సేవించడం పండించడం లాంటివి నిర్వహిస్తే చట్ట ప్రకారం చర్యలు తీసుకుంటామన్నారు.

## విద్యాహక్కు చట్టం అమలు చేయాలి

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

విద్యాహక్కు చట్టం అమలు చేయని ప్రైవేట్, కార్పొరేట్ పాఠశాలలపై చర్యలు తీసుకోవాలని ఏఐవైఎఫ్ జిల్లా కార్యదర్శి మెస్రం భాస్కర్ డిమాండ్ చేశారు. శుక్రవారం ఆయన ఆదిలాబాద్‌లో మాట్లాడారు. నూతన పాఠశాలలకు మండల విద్యాశాఖ అనుమతులు ఇచ్చే క్రమంలో పూర్తిస్థాయి పర్యవేక్షణ చేయాలన్నారు. అధిక ఫీజులు వసూలు చేస్తున్న, గుర్తింపు లేని పాఠశాలల విషయంలో కఠినంగా వ్యవహరించాలని పేర్కొన్నారు.



## ఎస్టీపీపీలో సింగరేణి ఎస్సీ లైజన్ అధికారుల పర్యటన

**జైపూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

స్థానిక సింగరేణి థర్మల్ పవర్ ప్లాంటు (ఎస్టీపీపీ)లో ఎస్సీ లైజన్ అధికారుల బృందం శుక్రవారం పర్యటించింది. సింగరేణి ఎస్సీ చీఫ్ లైజన్ ఆఫీసర్, మణుగూర్ జీఎం రాంచందర్‌కు ఎస్టీపీపీ ఈడీ చిరంజీవి, జీఎం శ్రీనివాసులు స్వాగతం పలికారు. అడ్మిన్ భవన కార్యాలయంలో అధికారులతో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన మాట్లాడారు. ఉద్యోగాల నియామకాలు, పదోన్నతుల్లో పాలసీలో రూల్ ఆఫ్ రిజర్వేషన్(ఆర్వోఆర్) అమలు చేయాలని ఆదేశించారు. ఎస్టీపీపీలో ఎస్సీ ఉద్యోగుల వివరాలు అధికారులకు వివరించారు. ఎస్సీ నిరుద్యోగ యువతకు ఉపాధి కల్పనకు ప్రాధాన్యతనివ్వాలని అన్నారు.కార్యక్రమంలో ఎస్సీ అసోసియేషన్ ప్రెసిడెంట్ రాజేశ్వర్, వైస్ ప్రెసిడెంట్ వెంకటేశ్వర్రావు, జనల్ సెక్రెటరీ నాగేశ్వర్ రావు, జాయింట్ సెక్రెటరీ తిరుపతి, ఎస్టీపీపీ ఎస్సీ లైజన్ ఆఫీసర్ సురేశ్, డీజీఎంలు పాల్గొన్నారు.



# ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బక్రీద్‌కు ముస్తాబైన మసీదులు, ఈద్గాలు



## నేడు బక్రీద్ - ప్రత్యేక ప్రార్థనలకు ఏర్పాట్లు

**ఉట్నూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
ఉమ్మడి ఆదిలాబాద్ జిల్లాలో బక్రీద్‌కు మసీదులు, ఈద్గాలు ముస్తాబు చేశారు. శనివారం పండుగ సందర్భంగా ప్రత్యేక ప్రార్థనలకు ఆదిలాబాద్, మంచిర్యాల, నిర్మల్, ఆసిఫాబాద్ తదితర పట్టణాల్లో ఏర్పాట్లు చేశారు. ఇస్లాం క్యాలెండర్‌లోని బక్రీద్ మాసంలో 11వ రోజు పండుగ నిర్వహించుకోవడం ఆనవాయితీగా వస్తోంది. త్యాగనిరతికి ప్రతీకగా ముస్లింలు పండుగ జరుపుకుంటారు. పండుగ రోజు జంతువులను బలి ఇచ్చి మాంసాన్ని కుటుంబ సభ్యులు, బంధుమిత్రులు, పేదలకు సమభాగాలుగా పంపిణీ చేస్తారు. ఈద్గాలు, మసీదుల్లో ప్రత్యేక ప్రార్థనలకు నిర్వాహకులు ఏర్పాట్లు చేశారు. బక్రీద్ పండుగను త్యాగానికి ప్రతీకగా నెన్నెల మత గురువు షగీర్ అహ్మద్ పేర్కొన్నారు. చెడును నిరోధించడం, మంచిని పెంచడం, కష్టాల్లో సహనం వహిస్తూ త్యాగనిరతిని చూపించాలన్న సందేశమే ఖుర్బానీలో దాగి ఉందని, ప్రతీ ముస్లిం తన జీవిత కాలంలో ఒక్కసారైన హజ్ యాత్ర చేయాలని తెలిపారు. పండుగను శాంతియుత వాతావరణంలో కుటుంబ సమేతంగా జరుపుకోవాలని ఉట్నూర్‌లోని జామ మసీద్ మౌలానా కలీం పేర్కొన్నారు. ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ నియోజకవర్గ ప్రజలకు బక్రీద్ శుభాకాంక్షలు తెలిపారు.



## నార్నూరులో పర్యటించిన సబ్ కలెక్టర్

**నార్నూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
నార్నూర్ మండలంలో శుక్రవారం జిల్లా సబ్ కలెక్టర్ యువరాజ్ మర్మాట్ పర్యటించారు. ఈ సందర్భంగా గుంజాల గ్రామంలో ఏర్పాటు చేసిన భూ భారతి సదస్సును పరిశీలించారు. అనంతరం రైతుల నుంచి వచ్చిన ఫిర్యాదులను స్వీకరించి వారితో మాట్లాడారు. వారికి ఉన్న అన్ని సమస్యలను త్వరలో పరిష్కరిస్తామని పేర్కొన్నారు. కార్యక్రమంలో తహసీల్దార్ రాజలింగం, సంబంధిత అధికారులు తదితరులున్నారు.

## ప్రజా సంక్షేమమే ప్రభుత్వ లక్ష్యం



**ఆసిఫాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండలంలోని బాబాపూర్ గ్రామపంచాయతీలో ఇందిరమ్మ ఇళ్ల భూమి పూజలో కొమురంభీం ఆసిఫాబాద్ జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు కొక్కిరాల విశ్వప్రసాద్ రావు పాల్గొన్నారు. పేదల సంక్షేమమే ప్రజా ప్రభుత్వ లక్ష్యం అన్నారు. ఆసిఫాబాద్ మండల అధ్యక్షులు మసాదే చరణ్, కలీం, దీపక్ ఇందులాల్ నాయక్, అబాజీ, సుభాష్, శివప్రసాద్, రాజన్న, ఇందిరమ్మ కమిటీ సభ్యులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## కాగజ్‌నగర్‌లో బీజేపీ కార్యశాల



**కాగజ్‌నగర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
కాగజ్‌నగర్ రూరల్ మండల బిజెపి కార్యవర్గ సమావేశం ఎమ్మెల్యే హరీష్ బాబు నివాసంలో సాయంత్రం కాగజ్‌నగర్ రూరల్ మండల అధ్యక్షులు పుల్ల అశోక్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ కేంద్రంలో మూడవసారి భారతీయ జనతా పార్టీ అధికారంలోకి వచ్చి 11ఏళ్ళు పూర్తి చేసుకుందన్నారు. నీతి నిజాయితీగా రోజుకు 18 గంటలు భారత దేశ ప్రజల కోసం, ప్రజల సంక్షేమం కోసం ఒక్కరోజు సెలవు తీసుకోకుండా పనిచేస్తున్న గొప్ప వ్యక్తి భారత ప్రధాని నరేంద్ర మోడీ అని కొనియాడారు.

## యోగతో మానసిక ప్రశాంతత

**నార్నూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
యోగతో శరీర దృఢత్వంతో పాటు మానసిక శాంతికి ఔషధంగా పనిచేస్తుందని యోగ శిక్షకురాలు సరస్వతి అన్నారు. ఆమె శుక్రవారం నార్నూర్ మండల కేంద్రంలోని సేవాలాల్ భవనంలో అంతర్జాతీయ వారోత్సవాలను నిర్వహించారు. అనంతరం స్థానికులకు యోగ కార్యకలాపాలు చేయించి అవగాహన కల్పించారు. కార్యక్రమంలో పీఏసీఎస్ చైర్మన్ సురేష్ ఆడే, షేక్ సత్తార్, దేవిదాస్ తదితరులు పాల్గొన్నారు.



## సీఎంఆర్ఎఫ్ పేదలకు వరం



**జన్నారం, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
సీఎంఆర్ఎఫ్ పేదలకు వరమని కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు. జన్నారం మండలం తిమ్మాపూర్ గ్రామానికి చెందిన ఉప్పులేటి రాజకుమార్‌కు మంజూరైన రూ.26 వేల సీఎం ఆర్ఎఫ్ చెక్కును శుక్రవారం అందజేశారు. సందర్భంగా వారు మాట్లాడుతూ.. రోడ్డుప్రమాదంలో రాజ్కుమార్ కాలు విరగడంతో ప్రయివేట్ ఆస్పత్రిలో చికిత్స తీసుకొని, సీఎం రిలీఫ్ ఫండ్‌కు దరఖాస్తు చేసుకున్నారని చెప్పారు. ఆయనకు ఖానాపూర్ ఎమ్మెల్యే బొజ్జు పటేల్ చెక్కు మంజూరు చేయించారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వం పేద ప్రజలకు అండగా ఉంటుందన్నారు. ప్రభుత్వానికి ప్రజలు సహకరించాలని కోరారు. ఏఎంసీ డైరెక్టర్ ప్రదీప్, గ్రామ కమిటీ అధ్యక్షుడు గుగులావత్ రవి, మాజీ ఉపసర్పంచ్ చిందం చంద్రయ్య,కె. శ్రీనివాస్ కోవ శాంతయ్య, నరసయ్య, చిన్నయ్య పాల్గొన్నారు.

## గోండి వికీపీడియన్‌కు
# అరుదైన అవకాశం

**ఉట్నూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
మండల కేంద్రంలోని మత్తడి శంభుగూడకు చెందిన గోండి వికీపీడియన్ సిడాం వరప్రసాద్‌కు అరుదైన అవకాశం దక్కింది. సెంట్రల్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ క్లాసికల్ తమిళ్ ద్వారా ప్రచురించిన గ్రంథం తిరుక్కురల్ను గోండి భాషలోకి అనువదించడానికి అధికారిక ఆమోదం పొందారు. ఆయన ఇప్పటికే 250 ద్విపదల అనువాదాన్ని 25 అధ్యాయలు కేవలం 15 రోజుల్లో పూర్తి చేశారు. తిరుక్కురల్, ఆదిలాబాద్ మాండలికం గోండి లిపిలో రాబోతున్న సందర్భంగా వరప్రసాద్‌ను బోలి చేతో ఫౌండేషన్ సీఈవో సాయికిరణ్, సభ్యులు ఆత్రం మోతీరాం, ఆత్రం రాజ్కుమార్, మడావి రవి సన్మానించారు.





## సమస్యలు పరిష్కరించాలి

**బెల్లంపల్లి, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
మున్సిపాలిటీల్లోని పలువార్డుల్లో సమ స్యలు పరిష్కరించాలని కోరుతూ శుక్రవారం సీపీఐ నాయకులు మున్సిపల్ కమిషనర్‌కు వినతిపత్రం అందజేశారు. ఈసందర్భంగా పలువురు నాయకులు మాట్లాడుతూ పట్టణంలోని పలువార్డుల్లో అత్యవసర సమయాల్లో అంబులెన్సులు పోయేందుకు కూడ వీలులేకుండా స్థలాలు కబ్జా చేశారని వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. అక్రమ నిర్మాణాలను తొలగించి సమస్యలు పరిష్కరించాలన్నారు. పలువార్డుల్లో ఎక్కడ పడితే అక్కడ చెత్తచెదారం ఉంటుందని దీంతో రానున్న వర్షాకాలం నేపథ్యంలో ప్రజలు అనారోగ్యం బారిన పడే అవకాశాలు ఉన్నాయన్నారు. పారిశుధ్య చర్యలు పకడ్బందీగా చేపట్టాలని, వీధీ దీపాలు ఏర్పాటు చేయాలని డిమాండ్ చేశారు. రాజీవ్ యువ వికాస్, ఇందిరమ్మ ఇండ్లను అర్హులైన లబ్ధిదారులకు కేటాయించాలని సూచించారు. మిషన్ భగీరథ పైప్‌లైన్ లీకేజీలతో ప్రతి రోజు నీరు సరఫరా కావడం లేదని దీంతో ప్రజలు తాగునీటి ఇబ్బందులు ఎదుర్కొంటున్నారన్నారు. పట్ట ణంలోని పలువార్డులకు ఉపయోగకరంగా ఉండేదుకు కన్నాల బస్తీల సమ యంలో వైకుంఠదామం ఏర్పాటు చేయాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర సమితి సభ్యురాలు బొల్లం పూర్ణిమ, పట్టణ కార్య దర్శి రాజమౌళి, సహాయ కార్యదర్శి తిలక్, నాయకులు ఉపేందర్, రాజేశ్, శంకర్‌లు పాల్గొన్నారు.

## బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలి

**వాంకిడి, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
బడి ఈడు పిల్లలను బడిలో చేర్పించాలని వాంకిడి మండల విద్యాధికారి శివ చరణ్ కుమార్ అన్నారు. బడిబాట కార్యక్రమంలో భాగంగా శుక్రవారం వాంకిడి మండల కేంద్రంలోని జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల నుండి గ్రామపంచాయతీ వాంకిడి వరకు ఏంఈఓ, ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, ఎంపీఓ ఖాజా అజీజొద్దీన్, ఐకెపి ఎపిఎం మహేష్ కుమార్‌ల ఆధ్వర్యంలో ర్యాలీ నిర్వహించారు. బడిబాట కార్యక్రమాన్ని షెడ్యూల్ ప్రకారం నిర్వహించి నమోదు పెంచాలని ఎంపీడీఓ అన్నారు.



## ఆదివాసీలకు ఐటీడీఏ ద్వారా కల్పిస్తున్న ఉపాధి
# అవకాశాలు సద్వినియోగం చేసుకోవాలి

## ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి ఖుష్బూ గుప్తా



**ఉట్నూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
ఆదివాసీలకు ఐటీడీఏ ద్వారా కల్పిస్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకుని ఉపాధి పొందాలని ఐటీడీఏ పీవో ఖుష్బూ గుప్తా పేర్కొన్నారు. ఉట్నూర్ ఐటీడీఏ పరిధిలోని 25 పీవీటీజీ గ్రామాలకు మంజూరైన పీఎం జన్మన్ పథకం ద్వారా 25 వన్ధన్ వికాస్ (వీడీవీకే) కేంద్రాలు మంజూరైనట్లు తెలిపారు. ఐటీడీఏ కార్యాలయంలో అధికారులు, వీడీవీకేల అధ్యక్షులతో శుక్రవారం సమావేశం నిర్వహించారు. సమావేశంలో మినీ దాల్మిల్, పచ్చళ్ళు, పౌల్ట్రీ ఫార్మ్, పేపర్ ప్లేట్, ఇప్ప పరక నూనె, వెదురు కర్ర తయారీ కేంద్రాలకు కావల్సిన పరికరాలు, మిషనరీలు వాటికి కావల్సిన మెటీరియల్ గురించి చర్చించారు. అదేవిధంగా మిషనరీలు, పరికరాలు కొనుగోలు కోసం టెండర్ ప్రక్రియ త్వరలో ప్రారంభించనున్నట్లు తెలిపారు. ఐటీడీఏ ద్వారా యువతకు కల్పి స్తున్న ఉపాధి అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు. గిరిజన సంక్షేమ శాఖ కమిషనర్ కార్యాలయ డీడీ దిలీప్ కుమార్, ఎస్ఎంఎం ట్రైకార్ లక్ష్మి ప్రసాద్, సాయిచరణ్, ఆర్ఎం ట్రైఫెడ్ సందీప్ శర్మ, డీపీవో ప్రవీణ్, జేవీఎస్, వీడీవీకే సభ్యులు పాల్గొన్నారు.



# హరిహరవీరమల్లు మళ్ళీ వాయిదా!

పవన్ కళ్యాణ్ హరిహర వీరమల్లు సినిమా మరోసారి వాయిదా పడింది. ఈనెల 12న మూవీ విడుదల కావాల్సి ఉండగా.. పోస్ట్ ఫోన్ చేస్తున్నట్లు చిత్రయూనిట్ అధికారికంగా ప్రకటించింది. అయితే సినిమాకు సంబంధించిన వీఎఫ్ఎక్స్, గ్రాఫిక్స్ వర్క్స్ ఇంకా పూర్తి కాకపోవడం వల్లే నిర్మాతలు ఈ నిర్ణయం తీసుకున్నట్లు సమాచారం. గ్రాఫిక్స్ వర్క్ విషయంలో రాజీ పడకుండా, సినిమాను మెరుగైన అవుట్‌పుట్‌తో అందించాలని మేకర్స్ భావిస్తున్నారట. మూవీ ట్రైలర్ తో పాటు కొత్త విడుదల తేదీని త్వరలోనే ప్రకటిస్తామని తెలిపారు.ఇప్పటికే నాలుగు సార్లు వాయిదా పడిన ఈ చిత్రం.. ఇప్పుడు మరోసారి వాయిదా పడడంతో అభిమానుల ఎదురుచూపులపై నీళ్లు జల్లినట్లైంది. దాదాపు నాలుగేళ్ళ క్రితం మొదలైన ఈ ప్రాజెక్ట్.. ఇప్పటికీ విడుదలకు నోచుకోకపోవడం అభిమానులను నిరాశకు గురిచేస్తోంది. "మొన్నటివరకు వరకు పవన్ రాజకీయాలతో బిజీగా ఉండడం వల్ల ఆలస్యం అంటూ వచ్చారు. ఇప్పుడు పవన్ షూట్ కంప్లీట్ చేసినా విడుదలకు సిద్ధంగా లేదు!" అంటూ మేకర్స్ పై అసహనం వ్యక్తం చేస్తున్నారు ఫ్యాన్స్. సినీ ఇండస్ట్రీలో అత్యంత ఎక్కువ కాలం షూటింగ్, పోస్ట్ ప్రొడక్షన్ పనులు జరుపుకున్న సినిమాల లిస్ట్ లో.. ఇప్పుడు హరిహరవీరమల్లు కూడా చేరింది.



# ప్రభాస్‌పైనే మాళవిక ఆశలు!

రెబల్ స్టార్ ప్రభాస్ రాజా సాబ్ సినిమాతో తెలుగు తెరకు పరిచయమవుతుంది మళయాల భామ మాళవిక మోహనన్. ఇదివరకు తమిళ డబ్బింగ్ సినిమాలతో తెలుగు ఆడియన్స్ ముందుకు వచ్చిన ఈ అమ్మడు డైరెక్ట్ తెలుగు సినిమా సైన్ చేసింది మాత్రం రాజా సాబ్ తోనే. ప్రభాస్ లాంటి పాన్ ఇండియా స్టార్ తో ఛాన్స్ అంటే అమ్మడి దశ తిరిగినట్టే అనుకున్నారు. మారుతి డైరెక్షన్ లో రాబోతున్న రాజా సాబ్ సినిమాలో మాళవిక మోహనన్, నిధి అగర్వాల్ ఇద్దరు హీరోయిన్స్ గా నటిస్తున్నారు.థ్రిల్లర్ బ్యాక్ డ్రాప్ తో తెరకెక్కుతున్న ఈ ప్రాజెక్ట్ బాగా వస్తుంది అన్న టాక్ అయితే ఉంది. ఐతే మళయాళంలో సినిమాలు చేస్తూ ఉన్నా కూడా మాళవికకు ఆశించిన రేంజ్ లో స్టార్డం రాలేదు. స్టార్ మెటీరియల్ కి ఏమాత్రం తగ్గని అమ్మడి అందానికి ఎందుకో ఆశించిన విధంగా లక్ కలిసి రావట్లేదు. అందుకే అమ్మడు ప్రస్తుతం తన హోప్స్ అన్నీ కూడా రాజా సాబ్ మీద పెట్టుకుంది.ప్రభాస్ సినిమా అంటే నేషనల్ లెవెల్ లో బజ్ ఉంటుంది. సో ఈ సినిమా సక్సెస్ అయితే మాళవిక గురించి అందరు చర్చించే ఛాన్స్ ఉంటుంది. రాజా సాబ్ తో పాటు అమ్మడు కోలీవుడ్ స్టార్ కార్తితో సర్దార్ 2 సినిమా చేస్తుంది అమ్మడు. అంతేకాదు మళయాళంలో కూడా హృదయపూర్వం అనే సినిమా చేస్తుంది అమ్మడు. రాబోతున్న సినిమాల్లో ప్రభాస్ రాజా సాబ్ ఒక్కటి హిట్ పడితే మాత్రం తప్పకుండా అమ్మడి ఫేట్ మారే ఛాన్స్ ఉందని చెప్పొచ్చు.ప్రభాస్ రాజా సాబ్ ఈ సమ్మర్ రిలీజ్ అనుకోగా అది కాస్త డిసెంబర్ కి వాయిదా వేశారు. మారుతి మాత్రం ఈ సినిమా విషయంలో చాలా కాన్ఫిడెంట్ గా ఉన్నాడు. థమన్ మ్యూజిక్ అందిస్తున్న రాజా సాబ్ సినిమా విషయంలో ప్రతిదీ చాలా స్పెషల్ గా ఉండబోతుందని తెలుస్తుంది. రాజా సాబ్ సినిమా నుంచి అప్డేట్స్ కోసం ప్రభాస్ ఫ్యాన్స్ ఎంతో ఆశగా ఎదురుచూస్తున్నారు. త్వరలోనే సినిమా నుంచి టీజర్ రాబోతుందని తెలుస్తుంది. సినిమాలో స్పెషల్ సర్ ప్రైజ్ లు చాలా ఉన్నాయని అంటున్నారు. ఇన్నేళ్ల ఫ్యాన్స్ నిరీక్షణకు తప్పకుండా డబుల్ ట్రీట్ అందించేలా ఉంటుందని చిత్ర యూనిట్ గట్టినమ్మకంతో చెబుతున్నారు.



# క్రేజీ కాంబో ఫిక్స్!

బాలీవుడ్ స్టార్ హీరో అమీర్ ఖాన్ ప్రస్తుతం 'సితారే జమీన్ పర్' సినిమా ప్రమోషన్స్ లో బిజీగా. ఈ నేపథ్యంలో తాజాగా ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న అమీర్ ఖాన్ ఓ ఆసక్తికరమైన విషయాన్ని పంచుకున్నారు. నెక్స్ట్ తమిళ దర్శకుడు లోకేష్ కనగరాజ్‌తో కలిసి సినిమా చేయబోతున్నట్లు అధికారికంగా ధృవీకరించారు. అంతేకాదు ఇది ఒక సూపర్ హీరో కథాంశంతో భారీ యాక్షన్ ఎంటర్ టైనర్ గా ఉండబోతుందని తెలిపారు. ప్రస్తుతం స్క్రిప్ట్ వర్క్ తో బిజీగా ఉన్న ఈ ప్రాజెక్ట్ 2026లో ప్రారంభం కానుంది. అమీర్ ఖాన్ స్వయంగా ఈ చిత్రాన్ని నిర్మించనున్నారు. అయితే లోకేష్ కానగరాజ్ గతంలో ఈ సూపర్ హీరో కథను సూర్యతో చేయాలని అనుకున్నారట. కానీ కొన్ని కారణాల చేత అది కుదరలేదని సమాచారం. ఇప్పుడు అదే కథతో ఆమిర్ ఖాన్‌తో సినిమా ఉంటుందని ప్రచారం జరుగుతోంది.ఈ ప్రాజెక్ట్ కి సంబంధించిన మరిన్ని వివరాలు త్వరలోనే వెల్లడికానున్నాయి. ఏదేమైనా ఈ క్రేజీ కాంబో కోసం ప్రేక్షకులు ఆసక్తిగా ఎదురుచూస్తున్నారు. దీంతో పాటు అమీర్ రాజ్‌కుమార్ హిరానీ దర్శకత్వంలో దాదాసాహెబ్ ఫాల్కే బయోపిక్‌లో నటించడానికి సిద్ధమవుతున్నారు. ఈ ప్రాజెక్ట్ కూడా 2026లో ప్రారంభం కానున్నట్లు సమాచారం.



# దీపికకు నేనంటే చాలా ఇష్టం..

బాలీవుడ్ నటుడు, మోడల్ ముజమ్మిల్ ఇబ్రహీం వ్యాఖ్యలతో నటి స్టార్ దీపికా పదుకొనే మరోసారి వార్తల్లో నిలిచారు. ఇటీవలే ఓ ఇంటర్వ్యూలో పాల్గొన్న ముజమ్మిల్ దీపికా గురించి సంచలన కామెంట్స్ చేశాడు. గతంలో తాను, దీపికా రెండేళ్ల పాటు రిలేషన్ షిప్ లో ఉన్నామని చెప్పాడు. అయితే 2000లో దీపికా మోడలింగ్ కెరీర్ కోసం ముంబైకి వచ్చిన తొలినాళ్లలో తనకు ఆమెతో పరిచయం ఏర్పడిందని తెలిపాడు. అంతేకాదు దీపికా ముంబైకి వచ్చిన తర్వాత ఆమెకు పరిచయమైన మొదటి వ్యక్తి తానేనని ముజమ్మిల్ చెప్పారు. అలా తామిద్దరూ మోడలింగ్ రంగంలో కొనసాగుతున్న సమయంలో రిలేషన్ షిప్ మొదలైనట్లు వెల్లడించాడు. ముజమ్మిల్ మరో ఆసక్తికరమైన విషయాన్ని కూడా పంచుకున్నాడు. ముందుగా దీపికానే తనకు ప్రపోజ్ చేసిందని.. కానీ తానే ఆ రిలేషన్ షిప్ బ్రేక్ చేసుకున్నానని తెలిపాడు. అప్పట్లో తమతో ఎక్కువగా డబ్బులేదని.. ఫైనాన్షియల్ గా ఇబ్బందులు పడేవాళ్లమని ఆనాటి రోజులను గుర్తుచేసుకున్నాడు. ఆటో రిక్షాలో వర్షంలో దీపికా, తాను డేట్స్ కి వెళ్లేవాళ్లమని చెప్పాడు. అయితే దీపికా పుట్టినరోజున తనతో డబ్బులేకపోయినా, తన DJ స్నేహితుడు సహాయంతో ఆమెకు నచ్చిన పాటను గంటన్నర పాటు ప్లే చేయించి సర్ప్రైజ్ చేశాను అంటూ దీపికతో తన ప్రేమ గురించి షాకింగ్ విషయాలు వెల్లడించాడు.

## కొనుగోళ్లలో వేగం పెంచాలి



**రెబ్బెన, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

కొనుగోలు కేంద్రాల్లో ధాన్యం కొనుగోలు ప్రక్రియను వేగవంతం చేయాలని అడిషనల్ కలెక్టర్ డేవిడ్ ఆదేశించారు. మండలంలోని ఎడవెల్లి గ్రామంలో ఏర్పాటు చేసిన యాసంగి వరి ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని శుక్రవారం సందర్శించారు. ఆయన మాట్లాడుతూ.. తేమశాతం తక్కువున్నా ధా న్యాన్ని వెంటనే తూకం వేసి కేటాయించిన రైస్ మిల్లులకు తరలించాలని నిర్వాహకులకు సూచించారు. అనంతరం కొండపల్లి గ్రామంలోని ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో ఏర్పా టు చేసిన భూభారతి రెవెన్యూ సదస్సుకు హాజరై దరఖాస్తుల స్వీకరణ ప్రక్రియ పరిశీలించారు. ప్రతీ సమస్య పరిష్కారమయ్యే దిశగా చర్యలు తీసుకోవాలని కోరారు. భూభారతి చట్టంలో భాగంగా నిర్వహిస్తున్న రెవెన్యూ సదస్సుల ద్వారా భూసమస్యలు త్వరగా పరి ష్కరించనున్నట్లు తెలిపారు. రైతులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. ఆయన వెంట తహసీల్దార్ సూర్యప్రకాశ్, ఏవో దీలిప్ కుమార్, సౌమ్య, ఏఈవో రాకేశ్, రెవెన్యూ సిబ్బంది పాల్గొన్నారు.

## పోలీసుల అదపులో బైక్ దొంగ

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

ద్విచక్ర వాహనం చోరీకి పాల్పడిన నిందితుడిని అరెస్టు చేసినట్లు వన్ టౌన్ సీఐ సునీల్ కుమార్ తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని హౌసింగ్ బోర్డు కాలనీకి చెందిన సాయికిరణ్ భుక్తాపూర్ ప్రాంతంలో గల ఎరువుల దుకాణం ముందు గురువారం తన బైక్ పార్కింగ్ చేయగా భీంపూర్ మండలంలోని నిపాని గ్రామానికి చెందిన అరిగెల మహేశ్ దొంగలించినట్లు పేర్కొన్నారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని శివాజీచౌక్ లో ఆయనను అరెస్టు చేసి రిమాండ్‌కు తరలించినట్లు ఆయన వివరించారు.

# అటవీ అధికారులు మానవత్వంతో వ్యవహరించాలి

### కేసుల పేరుతో భయభ్రాంతులకు గురి చేయొద్దు - బీఆర్ఎస్ నాయకుడు ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్

**బెజ్జూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

అటవీశాఖ అధికారులు ప్రజలతో మానవత్వంతో వ్యవ హరించాలని, కేసులు పెడతామని బెదిరిస్తూ అణిచి వేయొద్దని బీఆర్ఎస్ రాష్ట్ర నాయకుడు డాక్టర్ ఆర్ఎస్ ప్రవీణ్ కుమార్ డిమాండ్ చేశారు. శుక్రవారం మండల కేంద్రంలో ఆయన విలేకరులతో మాట్లాడారు. అటవీ శాఖ మంత్రి కొండా సురేఖ వెంటనే స్పందించి అటవీ అధికారులు రైతులను వేధించకుండా ఆదేశించాలని డిమాండ్ చేశారు. సిర్పూర్ నియోజకవర్గంలో గంజాయి సరఫరా పెరిగిందని, యువత అప్రమత్తంగా ఉండి మహమ్మారిని ఇంట్లోకి రాకుండా జాగ్రత్త వహించాలని కోరారు. ఇటీవల బెజ్జూర్ ఎస్సైపై దాడికి యత్నించిన మాజీ ఎమ్మెల్యే కోనప్ప అనుచరులను చట్ట ప్రకారం శిక్షించాలని డిమాండ్ చేశారు. మర్తిడికి శివారులో చిన్నక్కకు చెందిన భూమిని అక్రమంగా పట్టా చేసుకుని మాజీ ఎమ్మెల్యే అండతో విక్రయించారని తెలిపారు. మాజీ ఎమ్మెల్యే అనుచరుల ఆగడాలను అరికట్టాలని డిమాండ్ చేశారు. బెజ్జూర్ మండల కన్వీనర్ సారయ్య, యూత్ అధ్యక్షుడు కాశిపాక రాజు, నాయకులు హరి, వరలక్ష్మి, కమల, శంకర్ తదితరులున్నారు.



## పెళ్లి కావడం లేదని ఆత్మహత్య

**తానూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**



పెళ్లి కావడం లేదని యువకుడు ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు ట్రైయినీ ఎస్సై నవనీత్ రెడ్డి తెలిపారు. ఆయన కథనం ప్రకారం.. మండల కేంద్రానికి చెందిన వాగ్మారే ఆకాశ్ (25) ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేసి కుటుంబాన్ని పోషించేవాడు. తల్లి కొద్యబాయికి కొంత కాలంగా మానసిక పరిస్థితి బాగాలేదు. ఇంట్లో పనులు చేసే వారు లేక వంట చేసుకోవడం ఇబ్బందిగా ఉందని, తల్లి మానసిక పరిస్థితి బాగా లేకపోవడం, తనకు పెళ్లి కావడం లేదని సోదరికి గురువారం రాత్రి ఫోన్లో చెప్పాడు. తల్లి బంధువుల ఇంటికి వెళ్లడంతో ఒంటరిగా ఉన్న ఆకాశ్ మనస్తాపంతో రాత్రి ఇంట్లో ఉరేసుకున్నాడు. శుక్రవారం ఉదయం ఇంటిపక్క వారు చూసి సమాచారమివ్వడంతో ట్రైయినీ ఎస్సై అక్కడికి చేరుకుని మృతదేహాన్ని పరిశీలించారు. సోదరి గాయక్వాడ్ గీతాంజలి ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ట్రైయినీ ఎస్సై తెలిపారు.

## రాజకీయాలకతీతంగా అభివృద్ధి : ఎమ్మెల్యే పాయల్

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**



రాజకీయాలకతీతంగా గ్రామాల అభివృద్ధికి తనవంతుగా కృషి చేస్తానని ఎమ్మెల్యే పాయల్ శంకర్ అన్నారు. శుక్రవారం జైనథ్ మండలం దీపాయిగూడలో శ్రీ రామ కళ్యాణ మండపం నిర్మాణ భూమి పూజ కార్య క్రమానికి ఎమ్మెల్యే పాల్గొన్నారు. రూ.50లక్షలతో నిర్మించే కళ్యాణ మండపం నిర్మాణానికి భూమి పూజ చేశారు. అలాగే మకోడ, ఆకుర్ల గ్రామాల్లో రూ.20 లక్షలతో నిర్మించిన పంచాయితీ భవ నాలను ప్రారంభించారు. ఎన్నికల సమయంలోనే రాజకీయాలు ఉంటాయన్నారు. ఈ కార్యక్రమంలో అధికారులు మండల అధ్యక్షులు కరుణాకర్ రెడ్డి, రాకేష్ రెడ్డి, అశోక్ రెడ్డి విశాల్,విజయ్,గంగాధర్ భూమన్న, వేదవ్యాస్ తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ బడుల్లోనే చేర్పించాలి



**ఇచ్చోడ** : అంతరాలు లేని విద్యా విధానం రావాలని నర్సిరెడ్డి అన్నారు. రాష్ట్ర వ్యాప్తంగా ప్రజలను చైతన్యపర్చాలనే ఉద్దేశంతో చేపట్టిన ప్రచార జాతా శుక్రవారం నేరడిగొండ, ఇచ్చోడ మండల కేంద్రాలకు చేరుకుంది. ఈ సందర్భంగా ఆయన మాట్లడారు. ఇందులో టీఎస్ యూటీఎఫ్ నేరడి గొండ మండల అధ్యక్షుడు బి.రాజ్కుమార్, కోశాధికారి ఉదయ కిరణ్, ఆశ్రమ ఉన్నత పాఠశాల హెచ్ఎం అంబారావు, ఈశ్వర్, చంద్రశేఖర్, సతీశ్ పాల్గొన్నారు.



# ఊబకాయంతో యమా డేంజర్

## భవిష్యత్ ప్రమాద ఘంటికలు

ప్రభాత సమాచారం, హెల్త్ డెస్క్

**ఊబకాయం** : ప్రస్తుతం అతిపెద్ద సమస్యగా మారింది. ప్రపంచ వ్యాప్తంగా ఊబకాయుల సంఖ్య పెరుగుతోంది. దీంతో చాలా మంది ఇబ్బంది పడుతున్నారు. అయితే ఇందుకు వైద్యులు అనేక కారణాలు చెబుతున్నారు. భారత దేశంలో 2050 నాటికి భారతదేశంలో అధిక బరువుగల వారి సంఖ్య ఏకంగా 45 కోట్లకు చేరే అవకాశం ఉంది. ఈ సమస్య 15%-%24 ఏళ్ల యువతలోనూ, 5%-%14 ఏళ్ల పిల్లల్లోనూ వేగంగా పెరుగుతోంది. ప్రస్తుతం చైనా, అమెరికా తర్వాత భారత్ ఊబకాయ సమస్యలో మూడో స్థానంలో ఉంది. 2021 గణాంకాల ప్రకారం దేశంలో 17.6 కోట్ల మంది అధిక బరువుతో ఉన్నారు. రాబోయే కొన్నేళ్లలో అమెరికాను అధిగమించి, ప్రపంచంలో ఊబకాయుల సంఖ్యలో భారత్ రెండో స్థానంలో నిలిచే అవకాశం ఉందని లాన్సెట్ జర్నల్ తెలిపింది.

**తెలుగు రాష్ట్రాల్లోలనూ..**

తెలుగు రాష్ట్రాల్లోనూ ఈ సమస్య వేగంగా విస్తరిస్తోంది. హైదరాబాద్ (Hyderabad)లోని ఐటీ ఉద్యోగుల్లో ఎక్కువ మంది స్థూలకాయంతో బాధపడుతున్నట్లు సర్వేలు వెల్లడిస్తున్నాయి. ఈ పరిస్థితి మన దగ్గర ప్రమాద సంకేతాలు మోగిస్తోందని అర్థం చేసుకోవాలి. జీవన శైలి, వ్యాయామం లేకపోవడం, వేళాపాల లేకుండా తినడం వంటి కారణాలు ఊబకాయానికి కారణం అంటున్నారు.

**ఆహారంలో జాగ్రత్తలు – మైండ్‌ఫుల్ ఈటింగ్ కీలకం**

నిపుణుల అభిప్రాయం ప్రకారం, ఊబకాయానికి ప్రధాన పరిష్కారం 'మైండ్‌ఫుల్ ఈటింగ్'. దీని కోసం కొన్ని సూత్రాలు పాటించాలి. ఆకలి వేసినప్పుడు మాత్రమే తినాలి. సమయం అయిందని అనవసరంగా ఆహారం తీసుకోవడం బరువు పెరగడానికి దారితీస్తుంది. ఒంటరితనం, బాధ లేదా కాలక్షేపం కోసం అతిగా తినడం మానాలి. భోజన సమయంలో టీవీ, మొబైల్ వంటి పరధ్యానాలు లేకుండా, ఏం తింటున్నామో, ఎంత తింటున్నామో శ్రద్ధగా గమనించాలి. ఆహారం రుచిని ఆస్వాదిస్తూ నెమ్మదిగా తినాలి. క్యాలరీలపై అవగాహన ఉంచాలి. ఒక పూట ఎక్కువ తీసుకుంటే, తర్వాతి పూట తగ్గించాలి. సమతుల ఆహారం, క్రమం తప్పని వ్యాయామం, శారీరక శ్రమ, ఆరోగ్యకరమైన జీవనశైలి, తగిన నిద్ర, ఒత్తిడి నియంత్రణ వంటివి ఊబకాయాన్ని అరికట్టడంలో సహాయపడతాయి.

**యువత, పిల్లల్లో ఊబకాయం..**

'వరల్డ్ ఒబేసిటీ ఫెడరేషన్' ప్రకారం, ప్రాసెస్డ్ మరియు ప్యాక్ చేసిన ఆహారాలు యువత, పిల్లల్లో ఊబకాయానికి ప్రధాన కారణం. అదనంగా, మొబైల్ ఫోన్లు, టీవీలకు అతిగా అలవాటు పడడం, ఆటస్థలాల్లో శారీరక ఆటలు తగ్గిపోవడం కూడా ఈ సమస్యను తీవ్రతరం చేస్తున్నాయి.

### ఊబకాయం అంటే ఏమిటి?

శరీరంలో కొవ్వు అధికంగా పేరుకుపోతే దాన్ని ఊబకాయం అంటారు. దీన్ని బాడీ మాస్ ఇండెక్స్ ద్వారా కొలుస్తారు. ప్రపంచ ఆరోగ్య సంస్థ ప్రమాణాల ప్రకారం..

- 18.5 కన్నా తక్కువ: తక్కువ బరువు
- 18.5-24.9: సాధారణ బరువు
- 25-29.9: అధిక బరువు
- 30 కన్నా ఎక్కువ: ఊబకాయం

### ఊబకాయానికి కారణాలు

- జన్యుపరమైన అంశాలు
- అనారోగ్యకరమైన ఆహారపు అలవాట్లు
- శారీరక శ్రమ లేకపోవడం
- వాతావరణ కారణాలు
- కొన్ని ఔషధాల వాడకం

ఊబకాయం వల్ల వచ్చే అనారోగ్య సమస్యలు

అధిక బరువు ఉన్నవారికి ఇతర ఆరోగ్య సమస్యలు కూడా తలెత్తే ప్రమాదం ఉంది :

- టైప్-2 మధుమేహం
- అధిక రక్తపోటు
- గుండె జబ్బులు - ఫ్యాటీ లివర్
- మానసిక ఆరోగ్య సమస్యలు
- మహిళల్లో గర్భధారణ సమస్యలు



# రెవెన్యూ సదస్సులో రైతుల మధ్య గొడవ

**బెల్లంపల్లి, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని చంద్రవెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో శుక్రవారం నిర్వహించిన భూభారతి రెవెన్యూ సదస్సులో ఇద్దరు రైతుల మధ్య గొడవ జరిగింది. చంద్రవెల్లి శివారులోని సర్వే నంబరు 300/7/1 లో నాలుగెకరాల భూమి విషయంలో గ్రామానికి చెందిన పూదరి రమేష్, బుధాకుర్ధ గ్రామ పంచాయతీకి చెందిన మైల రాజ్కుమార్ మధ్య విభేదాలు తలెత్తాయి. భూమి పట్టా కోసం దరఖాస్తు చేసుకోవడానికి ఇద్దరూ సదస్సుకు వచ్చారు. దరఖాస్తు అందజేసే క్రమంలో ఇద్దరి మధ్య వాగ్వాదం జరిగింది. మాటామాట పెరిగి ఘర్షణకు దిగారు. తహసీల్దార్ కృష్ణ ఎదుటే ఘటన జరగడంతో రెవెన్యూ సిబ్బంది, గ్రామస్తులు గొడవ సద్దుమణిగేలా చేశారు. భూమి విషయమై ఇద్దరి మధ్య కొన్నేళ్లుగా విభేదాలు ఉన్నట్లు సమాచారం. రైతుల గొడవ సోషల్ మీడియాలో వైరల్గా మారింది. తాళ్లగురిజాల ఎస్సై రమేష్ అక్కడికి చేరుకుని ఇరువురిని పంపించి వేశారు. అనంతరం తాళ్లగురిజాల పోలీసు స్టేషన్లో ఒకరిపైనొకరు ఫిర్యాదు చేసుకోగా.. కేసు దర్యాప్తు



చేస్తున్నామని ఎస్సై తెలి పారు. కాగా, గొడవకు, రెవెన్యూ శాఖకు సంబంధం లేదని తహసీల్దార్ కృష్ణ తెలిపారు. వ్యక్తిగతంగా గొడవ జరిగిందని, గొడవకు కారణమైన ఇద్దరి పై పోలీసులు కేసు నమోదు చేశారని పేర్కొన్నారు.



## సిబ్బందిపై దాడి జరగలేదు : తహసీల్దార్

బెల్లంపల్లి మండలం చంద్రవెల్లిలో జరిగిన రెవిన్యూ సదస్సులో రైతులు ఘర్షణ పడిన విషయం తెలిసిందే. ఈ గొడవలో రెవిన్యూ సిబ్బందిపై ఎవరూ దాడి చేయలేదని తహశీల్దారు కృష్ణ పేర్కొన్నారు. గ్రామానికి చెందిన ఇద్దరు రైతులు భూమి విషయంపై దరఖాస్తులు ఇచ్చే క్రమంలో ఘర్షణ పడ్డారన్నారు. రైతులు మాత్రమే పరస్పరం దాడులు చేసుకున్నారని, సిబ్బందిపై రైతులు దాడి చేశారనేది తప్పుడు ప్రచారమన్నారు.



## గోదావరి ఘాట్ పైకి దూసుకొచ్చిన వాహనం

**ముథోల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
బాసర గోదావరి తీరంలోని మొదటి ఘాట్ పైకి బొలెరో వాహనం దూసుకొచ్చింది. శుక్రవారం మొదటి ఘాట్ వద్ద భక్తుల రద్దీ సాధారణంగా కంటే ఎక్కువగానే ఉంటుంది. అయితే ప్రతి ఘాట్ ముందర బులెరో వాహనం అదుపుతప్పి ఘాట్ పైకి దూసుకు రావడంతో ఈ ప్రమాదం సంభవించింది. స్థానికుల అప్రమత్తతో పెను ప్రమాదం తప్పిన భారీగానే ప్రాణనష్టం జరిగి ఉండేదని భక్తులు అంటున్నారు. ఆలయం తరపున భద్రత ఏర్పాట్లను పెంచి ఘాట్పైకి వాహనాలు రాకుండా తగిన చర్యలు తీసుకోవాలని కోరుతున్నారు.

## ఉరివేసుకుని ఒకరి ఆత్మహత్య

**ఆసిఫాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
ఆసిఫాబాద్ మండలంలోని జన్కాపూర్ గ్రామానికి చెందిన జువారి పెంటయ్య 52. శుక్ర వారం ఉరివేసుకుని ఆత్మహత్య చేసుకున్నాడు. సీఐ రవీందర్ తెలిపిన వివరాల ప్రకారం పెంటయ్య కారు డ్రైవర్గా జీవనం సాగిస్తున్నారు. శుక్రవారం ఉదయం అధిక మద్యం మత్తులో ఇంట్లో ఎవరి లేని సమయంలో ఫ్యాన్కు ఉరి వేసుకుని ఆత్మహత్యకు పాల్పడినట్లు సీఐ పేర్కొన్నారు.

## పోలీసుల పట్ల దురుసుగా ప్రవర్తించిన వ్యక్తి అరెస్ట్

**బెజ్జూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
పోలీసుల పట్ల ప్రవర్తించిన వ్యక్తి శుక్రవారం అరెస్ట్ చేసి, 14 రోజులు రిమాండ్ఖు పంపినట్లు ఎస్సై ప్రవీణ్ కుమార్ తెలిపారు. గురువారం వారసంతలో పోలీసుల తనిఖీలు నిర్వహిస్తుండగా పోలీసుల పట్ల పట్ల దురుసుగా ప్రవర్తించడం, విధులకు ఆటంకం కలిగించిన, మ ర్తడి గ్రామానికి చెందిన గోమాస నారాయణనను అరెస్ట్ చేసి, 14 రోజుల ఆసిఫాబాద్ కోర్టుకు రిమాండ్ పంపినట్లు ఎస్సె పేర్కొన్నారు.

## జీవితంపై విరక్తి చెంది వ్యక్తి ఆత్మహత్య

**కడెం, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
అప్పులు ఏలా తీర్చాలో బాధపడుతూ జీవితంపై విరక్తి చెంది ఓ వ్యక్తి ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డ ఘటన కడెం మండలంలో చోటుచేసుకుంది. శుక్రవారం ఎస్ఐ కృష్ణ సాగర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం... మండలంలోని చిట్యాల గ్రామానికి చెందిన బాణావత్ రవి 4 ఏళ్ల క్రితం అప్పు చేసి దుబాయ్ వెళ్లి తిరిగి వచ్చారు. చేసిన అప్పులు పెరగడంతో వాటిని ఏలా తీర్చాలో మదనపడుతూ జీవితంపై విరక్తి చెంది ఇంట్లో ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడని తెలిపారు.

## రోడ్డు ప్రమాదంలో ఒకరి మృతి

**బోథ్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
సోనాల మండలంలోని గుట్ట పక్క తండా శివారులోని స్మశాన వాటిక దగ్గర శుక్రవారం ఉదయం జరిగిన రోడ్డు ప్రమాదంలో ఒకరు మృతి చెందినట్లు ఎస్ఐ ప్రవీణ్ కుమార్ తెలిపారు. ఎస్ఐ తెలిపిన వివరాల ప్రకారం.. నిర్మల్ నుండి కిన్వాట్ కు కొత్తిమీర కట్టలను తీసుకు వెళ్తున్న ఆటోను గుర్తు తెలియని వాహనం ఢీకొనడంతో ఆటోలో ఉన్న వారికి తీవ్రగాయాలు కాగా, మరొకరు అక్కడికక్కడే మృతి చెందాడు. గాయపడిన వారిని బోథ్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించామని అన్నారు. ప్రమాదం జరిగిన మూడు గంటల్లోనే ఆటోను ఢీకొన్న గుర్తు తెలియని వాహనాన్ని సీసీ కెమెరాల ఆధారంగా బోథ్ పోలీసులు వాహనాన్ని గుర్తించడం తో సీఐ వెంకటేశ్వరరావు, ఎస్ఐ ప్రవీణ్ కుమార్ను సిబ్బందిని ఆదిలాబాద్ డీఎస్పీ జీవన్ రెడ్డి అభినందించారు.

## ప్రమాదవశాత్తు చెరువులో ట్రాక్టర్ పడి వ్యక్తి మృతి



**చెన్నూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని గంగారం గ్రామంలో ట్రాక్టర్తో పంట చేనును దున్నుతుండగా ప్రమాదవశాత్తు చెరువులో పడి కామెర తిరుపతి(45) మృతిచెందాడు. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. మంథని మండలం దుబ్బపల్లికి చెందిన తిరుపతి తన అత్తగారి గ్రామమైన చెన్నూర్ మండలం గంగారం గ్రామానికి గతనెల క్రితం వచ్చి ఇక్కడే ఉంటున్నాడు. తిరుపతి ట్రాక్టర్ డ్రైవర్గా పనిచేస్తున్నాడు. శుక్రవారం ట్రాక్టర్తో తన బంధువుల పంట చేనును దున్నుతున్నాడు. రివర్స్లో ఒడ్డుపైకి వస్తున్న క్రమంలో ప్రమాదవశాత్తు ట్రాక్టర్ పక్కనే ఉన్న చేపల చెరువులో పడింది. అందులో కొంతమేర నీరు ఉండేసరికి తిరుపతి అక్కడిక్కడే మృతి చెందాడు. దీంతో కుటుంబ సభ్యుల రోదనలు మిన్నంటాయి.. బాధితుల ఫిర్యాదు ఈమేరకు కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై వెంకటేశ్వర రావు తెలిపారు. మృతుడికి భార్య, ఇద్దరు పిల్లలు ఉన్నారు.

## బావిలో పడి వృద్ధురాలు మృతి

**లక్షెట్టిపేట, జూన్ 6 (ప్రభాత సమాచారం)**



మనువడి పెళ్లి నుంచి స్వగ్రామానికి బయలుదేరిన వృద్ధురాలు బావిలో శవమై కనిపించింది. గంపల పెల్లిలో ప్రమాదవశాత్తు బావిలో పడి బొప్పు శంకరవ్వ (69) మృతి చెందింది. రాయపట్నం నుంచి తన మనుమని వివాహం సందర్భంగా ఈనెల 4న గంపలపెల్లి గ్రామానికి వచ్చి తిరిగి రాత్రి తన స్వగ్రామం రాయపట్నం వెళ్తా అని చెప్పి వెళ్ళింది. కానీ ఇంటికి వెళ్లకపోవడంతో కుటుంబ సభ్యులు తెలిసిన వాళ్ళ ఇండ్లలో వెతికినా ఆచూకీ దొరకకపోవడంతో గురువారం రాత్రి లక్షెట్టిపేట పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయడంతో మిస్సింగ్ కేసు నమోదు చేశారు. శుక్రవారం ఉదయం గంపలపెల్లి బావిలో శవం కనిపించడంతో బంధువులు వెళ్లి చూసి తప్పిపోయిన శంకరవ్వ మృతదేహం అని గుర్తించారు. మృతురాలి కూతురు అప్పని మంగవ్వ ఫిర్యాదు మేరకు కేసునమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్ఐ సురేష్ తెలిపారు.

## విత్తన డీలర్లపై కేసు నమోదు

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
పట్టణానికి చెందిన నలుగురు విత్తన డీలర్లపై శుక్రవారం కేసు నమోదు చేసినట్లు టూటౌన్ సీఐ కరుణాకర్ రావు తెలిపారు. పట్టణానికి చెందిన నితిన్ అర్ధుల్వార్, నాగర్కల్ దేవేందర్, అడ్డి చంద్రశే ఖర్, అడ్డి మధుకర్ అనే విత్తన డీలర్లు నిబంధ నలకు విరుద్ధంగా పత్తి, మొక్కజొన్న విత్తనాలను మహారాష్ట్రకు తరలిస్తున్నారని వ్యవసా యాధికారి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేశామన్నారు. ఎవరైనా నకిలీ విత్తనాలు విక్రయిస్తున్నట్లు తెలిస్తే పోలీసులకు వెంటనే సమాచారం ఇవ్వాలని ఆయన సూచించారు.

## మహిళను ఆన్లైన్లో వేధించిన యువకుడు అరెస్ట్

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**



ఆన్లైన్లో మహిళను వేధిస్తున్న యువకుడిని అరెస్టు చేసినట్లు షీటీమ్ ఇన్చార్జి ఏఎస్సై బి.సుశీల తెలిపారు. ఆదిలాబాద్ పట్టణంలోని సన్ షైన్ హబ్లో విధులు నిర్వర్తిస్తున్న ఓ మహిళ ఫిర్యాదుతో మహారాష్ట్రలోని పాఠంకు చెందిన నిందితుడు గొంటిముక్కుల కరణ్ను శుక్రవారం మహారాష్ట్ర నుంచి జిల్లాకేంద్రానికి తీసుకొచ్చి వన్టౌన్లో కేసు నమోదు చేసినట్లు పేర్కొన్నారు. నిందితుడు మహిళను వాట్సాప్లో వేధించడం, ఫోన్లు చేస్తూ అసభ్యపదజాలంతో తిట్టడంతో సదరుమహిళ షీటీం బృందాన్ని సంప్రదించినట్లు తెలిపారు.

## విద్యుత్ షాక్తో గేదె మృతి

**జన్నారం, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
మండలంలోని కవ్వాల్ గ్రామ శివారులో విద్యుత్ షాక్తో గేదె మృతి చెందింది. స్థానికుల కథనం ప్రకారం గ్రామానికి చెందిన జక్కుల లక్ష్మీ గేదె గురువారం రాత్రి గ్రామ శివారులోని ట్రాన్స్ఫార్మర్ వద్ద మేత కోసమని వెళ్లి విద్యుత్షాక్కు గురై మృతి చెందిందని తెలిపారు. గేదె చనిపోవడంతో తీవ్రంగా నష్టపోయానని బాధితురాలు లక్ష్మీ రోదించారు. ప్రభుత్వం పరిహారం అందించి ఆదుకోవాలన్నారు.





## తప్పిపోయిన చిన్నారిని అప్పగింత

**మందమర్రి, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
తప్పిపోయిన చిన్నారిని తల్లిదండ్రులకు అప్పగించినట్లు ఎస్సై రాజశేఖర్ తెలిపారు. పట్టణంలోని మొదటిజోన్ సీఎస్ఐ చర్చికి సమీపంలోని మూడేళ్ల చిన్నారి ఆరాధ్య శుక్రవారం మధ్యాహ్నం ఇంటి నుంచి తప్పిపోయింది. స్థానిక సాయిబాబా ఆలయం వద్ద ఆ చిన్నారి అక్కడివారికి కనిపించింది. వారు బ్లాకోట్ పోలీసులకు అప్పగించారు. పోలీసులు వాట్సాప్ గ్రూప్ ద్వారా ప్రచారం చేయడంతో తల్లిదండ్రులు జమున-రాజులు పోలీస్ స్టేషన్కు వెళ్లగా చిన్నారిని అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.

## చికిత్సపొందుతూ వృద్ధుడి మృతి

**మంచిర్యాల, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
గుర్తుతెలియని పురుగుల మందు తాగిన వృద్ధుడు చికిత్స పొందుతూ మృతిచెందాడు. హాజీపూర్ ఎస్సై స్వరూప్ రాజ్ కథనం ప్రకారం.. మండలంలోని ముల్కల్ల గ్రామంలోని వాగొడ్డుపల్లెకు చెందిన పెట్టం మల్లయ్య (68), భార్య మల్లక్క దంపతులు. వారితో ఉన్న పాత గొడవలను మనసులో పెట్టుకుని వాగొడ్డుపల్లెకు చెందిన లగిశెట్టి అమ్మక్క, ఆమె కుటుంబ సభ్యులు గురువారం మల్లయ్య, మల్లక్కపై గురువారం భౌతిక దాడి చేసి దుర్భాషలాడి మానసిక ఇబ్బందులకు గురిచేశారు. పిల్లలు లేని మల్లయ్య చావక ఎందుకు బతుకుతున్నావని ఊరందరి ముందు తిట్టడంతో తీవ్ర మనస్తాపం చెందాడు. మల్లయ్య గుర్తుతెలియని పురుగుల మందు తాగాడు. స్థానికులు గమనించి ఆస్పత్రికి తరలించారు. చికిత్సపొందుతూ రాత్రి మృతిచెందాడు. భార్య మల్లక్క ఫిర్యాదుతో కేసు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

## దాడి చేసిన ఇద్దరి రిమాండ్

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**
ఈనెల 2న దాడికి పాల్పడిన ఇద్దరిని రిమాండ్కు తరలించినట్లు మావల సీఐ కర్రెస్వామి తెలిపారు. మావల పోలీస్ స్టేషన్ పరిధిలోని దస్నాపూర్ కాలనీకి చెందిన కొండ మహేశ్, కొండ వెంకటేష్లు అదే కాలనీకి చెందిన మల్లయ్య తల్లిదండ్రులు గంగమ్మ, లస్మన్నలపై దాడికి దిగారు. దీంతో మల్లయ్య ఈనెల 3న ఫిర్యాదు చేయగా నిందితులను అరెస్టు చేసి రిమాండ్కు తరలించినట్లు మావల సీఐ పేర్కొన్నారు.



ఇది నాలుగు వేల సంవత్సరాల కిందట జరిగిన సంఘటన. ఒక యుగపురుషుడు మహాత్యాగం చేశాడు. తొలుత కన్నదేశాన్ని త్యాగం చేశాడు. ఆ తరువాత భార్యాబిడ్డలను త్యాగం చేశాడు. ఇంకా అన్నింటికంటే మిన్నగా.. ప్రాణపదంగా పెంచుకున్న ఏకైక కుమారుడ్ని కూడా త్యాగం చేశాడు. అన్ని దైవ పరీక్షల్లో విజయం సాధించాడు. ఆయన త్యాగంలో దైవభీతి ఉంది.. ఆయన త్యాగంలో దైవ విధేయత ఉంది. ఆయన త్యాగంలో కర్తవ్య నిర్వహణ ఉంది. ఆయన త్యాగంలో దీక్ష ఉంది. ఆయన త్యాగంలో చిత్తశుద్ధి ఉంది. ఆయన త్యాగంలో నాటి నుంచి నేటికీ ఆదర్శం ఉంది. ఆయన త్యాగఫలితమే ఈనాడు ప్రపంచ ముస్లిములు జరుపుకునే బక్రీద్ పండుగ. అదే ఖుర్బానీ పండుగ. అదే ఈదుల్ అజ్‌హా.

-ప్రభాత సమాచారం, న్యూస్ డెస్క్

మహ్మదీయ ముఖ్య పండుగల్లో బక్రీద్ ఒకటి.. దైవారాధన విశిష్టతను ప్రచారం చేసే నిమిత్తం ఒక మహనీయుడు చేసిన నిరుపమాన త్యాగశీలతకు ప్రతీకగా ఈ పండుగను జరుపుకుంటారు.. బక్రీద్‌ను ఈదుజ్జహాగా కూడా పిలుస్తారు.. ప్రతి ముస్లిం పంచ సూత్రాలను తప్పకుండా ఆచరించాలి.. అల్లాపై విశ్వాసంతో ముస్లిములు ప్రతి రోజూ అయిదుసార్లు నమాజ్ చేస్తారు.





# త్యాగాలకు ప్రతీక.. బక్రీద్!

- మసీదులు, ఈద్గాలలో ప్రార్థనలు
- సామూహిక ప్రార్థనలకు ఏర్పాట్లు పూర్తి
- అవాంఛనీయ ఘటనలు జరగకుండా పోలీస్ ప్రొటెక్షన్







## బక్రీద్ పరమార్థం..

బక్రీద్ (ఈదుజ్జహా) బలినిచ్చే పండుగ. ఈదుజ్జహా అంటే ప్రాణార్పణ చేసే పర్వమని అర్థం.. మహాప్రవక్తగా ప్రణతికెక్కి 'హజ్రత్ ఇబ్రహీ' ఓ రోజు తన ఏకైక కుమారుడు ఇస్మాయిల్‌ను దైవసన్నిధిలో బలి ఇస్తున్నట్లు- కలకంటాడు. దేవుడు తన కుమారుడిని త్యాగం చేయమని కోరుతున్నాడని భావిస్తాడు. కళ్లకు గంతలు కట్టుకుని తన కుమారుని మెడపై కత్తిపెట్టి బలి ఇవ్వడానికి సిద్ధమవుతాడు. ఇస్మాయిల్ స్థానంలో ఒక పొట్టేలు ఉంటుంది. ఇబ్రహీం అనన్యమైన త్యాగాన్ని మెచ్చిన అల్లా ఇబ్రహీంను ఇమాన్‌గా నియమించినట్టు చెబుతారు. ఈ గాథ ప్రతిరూపమే బక్రీద్. అప్పటి నుంచి బక్రీద్ రోజున ముస్లింలు పొట్టేలు, మేకను ఖుర్బాని రూపంలో దానం చేస్తారు.

## ఖుర్బాని..

బక్రీద్ పశుబలి కోసమే నిర్దేశితమైందని భావించడం పొరపాటు-. మానవాళిలో ఆవరించి ఉన్న పశుత్వాన్ని అరికట్టి, నిష్కళంక హృదయులుగా ఉండడమనేది దైవానికి ప్రీతికరమని బక్రీద్ అంతర్బోధం. బక్రీద్ పండుగ రోజు నమాజ్ పూర్తయిన తర్వాత పొట్టేలును బలి ఇస్తారు. దీన్నే ఖుర్బాని అంటారు. ఖుర్బాని ఇచ్చిన పొట్టేలు మాంసాన్ని మూడు భాగాలు చేస్తారు. ఒక భాగాన్ని పేదలకు, మరో భాగాన్ని బంధు వులకు దానం చేస్తారు. మూడో భాగాన్ని ఇంట్లోనే వండి స్నేహితులకు, ఆత్మీయులకు విందు ఏర్పాటు చేస్తారు.



## మక్కా, మదీనా పవిత్రమైనవి..

సౌదీ అరేబియాలోని మక్కా, మదీనా ప్రాంతాలు ముస్లింలకు అతి పవిత్రమైనవి.. ఇస్లాం మత స్థాపకుడైన మహమ్మద్ ప్రవక్త జన్మించింది, హిజ్రా చేసింది, ఇస్లాం మతం స్థాపించింది మక్కా, మదీనా నగరాల్లోనే.. ఆర్థిక స్థోమత కలిగిన ప్రతి ముస్లిం జీవితంలో ఒక్కసారైనా హజ్ యాత్ర చేయాలి.. బక్రీద్ పర్వదినాన మక్కా నగరంలోని మహమ్మద్ ప్రవక్త ఏర్పాటు చేసిన 'కాబా' మదీనా నగరంలోని మహ్మద్ ప్రవక్త సమాధిని దర్శించుకుంటారు. దీనినే హజ్ అంటారు. పవిత్రమైన మక్కా యాత్ర (హజ్) చేస్తే జీవితంలో చేసిన పాపాలన్నీ తొలగిపోతాయని నమ్మకం. బక్రీద్ రోజున ప్రపంచంలోని ముస్లింలంతా ఒకేసారి ప్రార్థనలు నిర్వహిస్తారు. అందుకే ఈ పండుగను అతిపవిత్రంగా జరుపుకుంటారు.



## ఏర్పాట్లు పూర్తి..

ముస్లీంలు బక్రీద్‌ను పురస్కరించుకొని సామూహిక ప్రార్థనలు చేసేందుకు మసీదులు, ఈద్గాలలో ఇప్పటికే ఏర్పాట్లు పూర్తి చేశారు. ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా పోలీస్ అధికారులు పర్యవేక్షణ చేస్తున్నారు.



## రైతులు ఆయిల్ ఫాం పంటల సాగుపై
# రైతులు దృష్టి సారించాలి

### తక్కువ ఖర్చుతో అధిక లాభాలు - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్

**కడెం, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

రైతులు తమ వ్యవసాయ భూములలో ఆయిల్ ఫామ్ పంటను పండించాలని, తద్వారా తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందిస్తుందని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. కడెం మండల కేంద్రంలోని ఓ రైతు తన పంట పొలంలో పండించిన ఆయిల్ ఫాం మొదటి కోతను ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్ కోశారు. అనంతరం మండల కేంద్రంలోని రైతు వేదిక భవనంలో ఉద్యానవన పట్టు పరిశ్రమ, ప్రీ యూనిక్ ఇండియా ప్రైవేటు లిమిటెడ్ వారి ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన ఆయిల్ ఫాం సాగు విధానంపై నిర్వహించిన అవగాహన సదస్సులో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ఆయిల్ ఫాం సాగుతో అధిక లాభాలు పొందవచ్చని అన్నారు. రైతులు ఆయిల్ ఫాం సాగు పై దృష్టి సారించాలని, ప్రభుత్వం తరుపున అన్ని రకాల సౌకర్యాలు కల్పిస్తామని పేర్కొన్నారు. రైతులు తమ పంట పొలాలలో ఆయిల్ ఫాం సాగు చేసిన అనంతరం పంట కోతకు వచ్చే వరకు అంతర్గత పంటలను పండించవచ్చని తెలిపారు. ఖానాపూర్ నియోజకవర్గంలోని రైతులు వ్యవసాయ, ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారుల, శాస్త్రవేత్తల సూచనల మేరకు పంటలను పండించి, తక్కువ ఖర్చుతో అధిక లాభాలు అందించే పంటల సాగుపై దృష్టి సారించాలని అన్నారు. అనంతరం రైతులకు జిలుగు విత్తనాలను పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో ఉద్యాన, పట్టు పరిశ్రమ శాఖల అధికారులు, ప్రజా ప్రతినిధులు, కాంగ్రెస్ పార్టీ నేతలు, రైతులు తదితరులు పాల్గొన్నారు.







## ముందస్తు ప్రణాళికతోనే
# సీజనల్ వ్యాధుల కట్టడి

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

సీజనల్ వ్యాధుల కట్టడికి పకడ్బందీ ప్రణాళిక సిద్ధం చేయాలని కలెక్టర్ రాజర్షి షా ఆదేశించారు. సీజనల్ వ్యాధుల సంసిద్ధతపై కలెక్టరేట్ సమావేశ మందిరంలో శుక్రవారం జిల్లా సమన్వయ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రజలు డెంగీ, మలేరియా, చికున్గున్యా, విషజ్వరాల బారిన పడకుండా పాటించాల్సిన చర్యలు, తీసుకోవాల్సిన జాగ్రత్తలపై అవగాహన కల్పించేందుకు ముందస్తు వైద్య శిబిరాలు నిర్వహించాలన్నారు. వైద్యులు, సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉంటూ వైద్య సేవలు అందించాలన్నారు. హైరిస్క్ గ్రామాలపై ప్రత్యేక శ్రద్ధ వహించాలన్నారు. సమావేశంలో డీఎంహెచ్ఓ నరేందర్ రాథోడ్, జెడ్పీసీఈవో జితేందర్రెడ్డి, డీపీవో రమేశ్, మున్సిపల్ కమిషనర్ సీవీఎన్.రాజు, వివిధ శాఖల జిల్లా అధికారులు, ఎంపీడీవోలు, ఎంపీవోలు పాల్గొన్నారు.



## మహిళా డిగ్రీ కళాశాలలో దరఖాస్తులకు ఆహ్వానం



**మంచిర్యాల, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

మంచిర్యాల పట్టణంలోని తెలంగాణ సోషల్ వెల్ఫేర్ రెసిడెన్షియల్ డిగ్రీ కళాశాలలో 2025-26 విద్యా సంవత్సరానికి మహిళ విద్యార్థుల నుంచి దరఖాస్తులు స్వీకరిస్తున్నామనీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ జి అనూష శుక్రవారం తెలిపారు. బీఎస్సీ విభాగంలో ఎంపీసీ, ఎంఎస్డీ ఎస్సీజెడ్సీ, ఏంజెడ్సీ, బీకాం జనరల్, బీకాం సీఏ, బిఏ హెచ్ ఈ పి కోర్సులలో అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. 2025 ఇంటర్మీడియట్ పాస్ అయిన అర్హులైన మహిళ విద్యార్థులు పది, ఇంటర్ మెమోలు, తాజా ఆదాయ ధ్రువీకరణ పత్రం, కుల ధ్రువీకరణ పత్రం, 5 పాస్ పోర్ట్ సైజ్ ఫోటోలతో దరఖాస్తులను ఈనెల 23వ తేదీలోగా నేరుగా కళాశాలలో సమర్పించాలని కోరారు. మరిన్ని వివరాలకు 79950 10674లో సంప్రదించవచ్చునన్నారు.

# మైక్రోఫైనాన్స్‌లపై తప్పుడు ప్రచారం సరికాదు



**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

కొంత మంది స్వార్థంతోనే వడ్డీవ్యాపారులు, దళారులు మైక్రోఫైనాన్స్ సంస్థలపై తప్పుడు ప్రచారం చేస్తున్నారని కలెక్టర్ రాజర్షి షా అన్నారు. జిల్లా కేంద్రంలోని ఓ ప్రైవేట్ ఫంక్షన్ హాల్లో ఆర్బీఐ గుర్తించిన మైక్రోఫైనాన్స్ ఇండస్ట్రీ నెట్వర్క్ ఆధ్వర్యంలో శుక్రవారం నిర్వహించిన ఆర్థిక అవగాహన కార్యక్రమానికి ఆయన ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. బ్యాంకింగ్ సేవలు అందుబాటులో లేనటువంటి మారుమూల, పట్టణ ప్రాంతాల్లో, బ్యాంకు సేవలు పొందలేనటువంటి వారికి ప్రయోజనం కల్పించేందుకే మైక్రోఫైనాన్స్ సంస్థలు పనిచేస్తున్నాయన్నారు. ఎలాంటి తాకట్టు, కండిషన్ లేకుండా వారిచ్చే రుణలతో తమ వ్యాపారాలకు నష్టం కలుగుతుందనే ఉద్దేశంతో వడ్డీ వ్యాపారులు తప్పుడు ప్రచారం చేస్తున్నారన్నారు. ఆర్బీఐ నిబంధనల ప్రకారమే రుణాలు ఇవ్వాలని, వాటిని చెల్లించే విధానంపై ముందుగానే వారికి అవగాహన కల్పించాలన్నారు. కార్యక్రమంలో జిల్లా లీడ్ బ్యాంకు మేనేజర్ ఉత్పల్ కుమార్, ఎంఎఫ్ఎఎన్ నెట్వర్క్ ప్రతినిధులు తదితరులు పాల్గొన్నారు.



## నైపుణ్యాలతో బోధన
# ప్రమాణాలు మెరుగు

**ముథోల్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

కమ్యూనికేషన్ నైపుణ్యాలు బోధన ప్రమాణాలు మెరుగుపర్చడంలో కీలకమని ఇన్చార్జి వీసీ గోవర్ధన్ పేర్కొన్నారు. ఆర్జీయూకేటీలో శుక్రవారం ఇంగ్లిష్ విభాగం ఆధ్వర్యంలో ఎఫెక్టివ్ కమ్యూనికేషన్ స్కిల్స్'అనే అంశంపై ఫ్యాకల్టీ డెవలప్మెంట్ ప్రోగ్రామ్ నిర్వహించారు. ఈ సందర్భంగా ఇన్చార్జి వీసీ మాట్లాడుతూ ఫ్యాకల్టీలు తమ ప్రొఫెషనల్ అభివృద్ధికి ఇవి ఎంతగానో ఉపయోగపడతాయని తెలిపారు. ఈ శిక్షణ కార్యక్రమం బోధనలో నైపుణ్యాల అభివృద్ధికి దోహదపడేలా ఉంటుందన్నారు. కార్యక్రమ సమన్వయకులుగా హెచ్ఓడీ విజయ్ కుమార్ అప్పింగర్, అసోసియేట్ డీన్లు విఠల్, మహేశ్, నాగరాజు, పీఆర్వో విజయ్ కుమార్ పాల్గొన్నారు.

## సీసీ కెమెరాలతో నేరాలను
# నియంత్రించవచ్చు

**జైపూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

సీసీ కెమెరాలతో నేరాలను నియంత్రించవచ్చని జైపూర్ ఏసీపీ వెంకటేశ్వర్ పేర్కొన్నారు. శుక్రవారం మండలంలోని టేకుమట్ల గ్రామంలో నేను సైతం కార్యక్రమంలో భాగంగా ఏర్పాటు చేసిన 14 సీసీ కెమెరాలను ప్రారంభించారు. ఏసీపీ మాట్లాడుతూ ప్రతి గ్రామంలో పురవీధుల గుండా సీసీ కెమెరాలను ఏర్పాటు చేసుకోవాలని సూచించారు. నేరాలు, దొంగతనాలు జరిగినప్పుడు నేరస్తులను సులువుగా గుర్తించవచ్చన్నారు. ఒక్క సీసీ కెమెరా వంద మంది పోలీసులతో సమానమని పేర్కొన్నారు. పోలీసులకు వ్యాపారస్తులు, ఇతర సంఘాల నాయకులు, ప్రజాప్రతినిధులు సహకరించాలని సూచించారు. కార్యక్రమంలో శ్రీరాంపూర్ సీఐ వేణుచందర్, జైపూర్ ఎస్ఐ శ్రీధర్, గ్రామస్థులు పాల్గొన్నారు.



# జిల్లాలో మూడు ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్లు

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

పర్యావరణానికి హాని కలిగించే ప్లాస్టిక్ వ్యర్థాలను నిర్మూలించేలా జిల్లాలోని ఇచ్చోడ, ఉట్నూర్, జైనథ్ మండలాల్లో ప్లాస్టిక్ రీసైక్లింగ్ యూనిట్ల ఏర్పాటుకు చర్యలు చేపట్టాలని కలెక్టర్ రాజర్షిషా ఆదేశించారు. కలెక్టరేట్ సమావేశ మందిరంలో స్వచ్ఛ భారత్ మిషన్, అమ్మ ఆదర్శ పాఠశాల, వన మహోత్సవ నిర్వహణపై సంబంధిత అధికారులతో శుక్రవారం సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. వనమహోత్సవంలో భాగంగా మొక్కలు నాటేందుకు అవసరమైన గుంతలను కూలీల ద్వారా సిద్ధం చేయాలని సూచించారు. ఈ ఏడాది 46.57 లక్షల మొక్కలు నాటనున్నట్లు తెలిపారు. అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ద్వారా చేపట్టిన పనుల రికార్డుల నమోదు సక్రమంగా జరగలేదని మరోసారి చేపట్టాలని సూచించారు. ఆయాశాఖల అధికారులు పాల్గొన్నారు.





# పేదలకు అండగా ఉండేది కాంగ్రెస్ ప్రభుత్వమే

**అర్హులైన వారందరికీ ఇందిరమ్మ ఇండ్లు - ఖానాపూర్ ఎమ్మెల్యే వెడ్మ బొజ్జు పటేల్**





**పెంబి, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

ప్రజా ప్రభుత్వ హయంలోనే పేదోడి సొంతింటి కల నెరవేరుతుందని, పేదల సంక్షేమమే రాష్ట్ర ప్రభుత్వ ధ్యేయమని ఖానాపూర్ నియోజకవర్గ శాసనసభ్యులు వెడ్మ బొజ్జు పటేల్ పేర్కొన్నారు. శుక్రవారం పెంబి మండల కేంద్రంలో ఇందిరమ్మ ఇండ్ల నిర్మాణ పనులకు భూమి పూజ చేసి అనంతరం లబ్ధిదారులకు ధృవీకరణ పత్రాలను అందజేశారు. ఈ సంద ర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ. ప్రతి మనిషి తన జీవిత కాలంలో తనకంటూ ఓ ఇండ్లు కావాలని రాత్రి పగలు కాయకష్టం చేసి సంపాదిస్తాడని, నాడు కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన మాట ప్రకారం నేడు ప్రతి పేద వాడికి ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తోందన్నారు. పేదల కోసం ప్రజా ప్రభుత్వం అహర్నిశలు కృషి చేస్తోందని తెలిపారు. పేదల కళ్ళల్లో ఆనందాన్ని నింపడమే ప్రజా ప్రభుత్వ లక్ష్యమన్నారు. ప్రతిపక్ష పార్టీలు ప్రజానికాన్ని తప్పుద్రోవ పట్టించడానికి చూస్తున్నాయని, ప్రజలేవరు తప్పుడు ప్రచారాలను నమ్మొద్దని అన్నారు. కవ్వాల్ అటవీ ప్రాంతాల్లోని కొన్ని గ్రామాలలో అడ్డంకులు ఉన్నాయనిజ్ ప్రభుత్వం తరుపున ఉత్తర్వులు రాగానే ఇందిరమ్మ ఇండ్లను మంజూరు చేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో అధికారులు, కాంగ్రెస్ పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# శాంతిభద్రతలకు భంగం కలిగించొద్దు

**■ కుమ్రంభీం ఆసిఫాబాద్ జిల్లా ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్**







**జైనూర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

శాంతి భద్రతలకు భంగం కలిగిస్తే కఠినచర్యలు తప్పవని ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ హెచ్చరించారు. శుక్రవారం జిల్లా కేంద్రంలోని పోలీస్ కార్యాలయంలో జిల్లా పోలీస్ అధికారులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి మాట్లాడారు. శాంతిభద్రతల పరిరక్షణలో భాగంగా తీసుకోవాల్సిన చర్యలు, నేరాల నియంత్రణకు తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి వివరించారు. 'డయల్ 100' ద్వారా వచ్చిన ఫోన్‌కాల్స్‌కు వేగంగా స్పందించి నేరాలను నియంత్రించాలని సూచించారు. సైబర్ నేరాల కట్టడికి తీసుకోవాల్సిన చర్యలు, జిల్లాలో నిషేధిత మత్తు పదార్థాల నియంత్రణ, అసాంఘిక కార్యకలాపాల నియంత్రణకు తీసుకోవాల్సిన చర్యలపై చర్చించారు. శనివారం నిర్వహించనున్న బక్రీద్ పండుగ సందర్భంగా ఎలాంటి అవాంఛనీయ ఘటనలు జరగకుండా ప్రతీ పోలీ స్టేషన్ పరిధిలో బందోబస్తు నిర్వహించాలని ఆదేశించారు. ఏఎస్పీ చిత్తరంజన్, కాగజ్‌నగర్ డీఎస్పీ రామానుజం, స్పెషల్ బ్రాంచ్, టాస్క్ ఫోర్స్ సీఐ రాణాప్రతాప్, సీఐ లు, ఎస్సైలు, ఆర్లు, ఇతర పోలీస్ అధికారులు, సిబ్బంది పాల్గొన్నారు.

**జోడేఘాట్ ను సందర్శించిన ఎస్పీ**

ఇటీవల బాధ్యతలు స్వీకరించిన ఎస్పీ పాటిల్ కాంతిలాల్ సుభాష్ శుక్రవారం జోడేఘాట్‌ను ఆదివాసీ నాయకులతో కలిసి సందర్శించారు. కుమురంభీం విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం మ్యూజియంను సందర్శించారు. ఆదివాసీ పెద్దలు పూల మొక్కలు అందించి, తలపాగా చుట్టి ఘనస్వాగతం పలికారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గిరిజన ఆదివాసీ జిల్లా ప్రజల కోసం పని చేస్తానని, మారుమూల గిరిజన గ్రామాల్లో ఎల్లవేళలా అందుబాటులో ఉంటూ సాయం అందిస్తామని చెప్పారు. ఈ సందర్భంగా గిరిజన ఆచార సంప్రదాయాలను అడిగి తెలుసుకున్నారు. ఏఎస్పీ చిత్తరంజన్, సీఐలు సత్యనారాయణ, రాణా ప్రతాప్, ఎస్సై మధుకర్, ఆదివాసీ నాయకులు పాల్గొన్నారు.



## జగన్నాథ్‌పూర్ ప్రాజెక్ట్ నుంచి
# సాగునీరు అందేలా చర్యలు

**కాగజ్‌నగర్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

జగన్నాథ్‌పూర్ ప్రాజెక్ట్ నీరు రైతులకు అందేలా చర్యలు తీసుకోనున్నట్లు అదనపు కలెక్టర్ దీపక్ తివారి తెలిపారు. శుక్రవారం కుమురం భీం ఆసిఫాబాద్ జిల్లా కాగజ్‌నగర్ మండలంలోని జగన్నాథ్‌పూర్ ప్రాజెక్టును కాగజ్‌నగర్ సబ్ కలెక్టర్ శ్రద్ధా శుక్లాతో కలిసి క్షేత్రస్థాయిలో సందర్శించారు. అనంతరం సబ్ కలెక్టర్ కార్యాలయంలో అధికారులతో సమీక్ష నిర్వహించారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ.. జగన్నాథ్‌పూర్ ప్రాజెక్ట్ ప్రస్తుత స్థితిపై దృష్టిలో ఉంచుకుని భవిష్యత్ ప్రణాళికలు రూపొందించాలని తెలిపారు. ప్రాజెక్ట్ భౌతిక, ఆర్థిక స్థితిగతులు తెలుసుకునేందుకు ఈనెల 9న కేంద్ర బృందం రానున్నట్లు పేర్కొన్నారు. ప్రాజెక్టును పరిశీలించి నివేదిక రూపొందిస్తారని తెలిపారు. సంబంధిత శాఖల అధికారులు ప్రాజెక్ట్ పూర్తి వివరాలతో సిద్ధంగా ఉండాలని సూచించారు. నీటి పారుదల శాఖ ఈఈ ప్రభాకర్, డీఈలు, ఏఈలు, కాగజ్ నగర్ మండల నీటి సరఫరా శాఖ డీఈలు, ఏఈలు అదనపు గ్రామీణాభివృద్ధి అధికారి రామకృష్ణ, ఇతర అధికారులు పాల్గొన్నారు.

విలేకరులు కావలెను
ప్రభాత సమాచారం
ఆదిలాబాద్ Digital Edition
మంచిర్యాల - కొమురం భీం ఆసిఫాబాద్ - నిర్మల్
వినూత్న రీతిలో వెలువడుతూ విశేష ఆదరణ పొందుతున్న ప్రభాత సమాచారం తెలుగు దినపత్రికకు ఆదిలాబాద్ ఉమ్మడి జిల్లా వ్యాప్తంగా పని చేయుటకు జిల్లాల వారిగా సాఫ్ట్ రిపోర్టర్లు, నియోజకవర్గాల వారిగా ఆర్సీ ఇన్‌చార్జీలు, మండలాల వారిగా విలేకరులు కావలెను.
ఆసక్తి ఉన్నవారు సంప్రదించండి
9440977660, 9110718194
PRABHATHASAMACHARAM.COM
TELANGANA TELUGU DAILY



# వనమహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలి

**ఉమ్మడి జిల్లా అధికారులతో సమీక్షలో పీసీసీఎఫ్ సువర్ణ**

**ఆదిలాబాద్, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

వన మహోత్సవ లక్ష్యాన్ని పూర్తి చేయాలని రాష్ట్ర ముఖ్య అటవీ సంరక్షణ అధికారి (పీసీసీఎఫ్) డాక్టర్ సువర్ణ అన్నారు. బాసర జోన్ పరిధిలోని ఆదిలాబాద్, నిజామాబాద్, జగిత్యాల, నిర్మల్ జిల్లాల అటవీ శాఖ అధికారులతో శుక్రవారం జిల్లా కేంద్రంలోని అటవీశాఖ కార్యాలయంలో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ వన మహోత్సవానికి సంబంధించి లక్ష్యాలను సాధించాలన్నారు. 46 లక్షల మొక్కలు నాటే లక్ష్యం పూర్తిచేయాలని పేర్కొన్నారు. ఎవరైనా కొత్తగా పోడు కోసం అటవీ భూ ములు సాగు చేస్తే కఠిన చర్యలు చేపట్టాలని ఆదేశించారు. మావల హరితవనం పార్కు, కుంటాల జలపాతాల్లో సఫారీలను ఏర్పాటు చేస్తామన్నారు. వాటి అభివృద్ధి కోసం కృషి చేస్తామని పేర్కొన్నారు. ఆదిలాబాద్ రూరల్ మండలంలోని చించుఘాట్ ప్రాంతాన్ని పరిశీలించారు. ఆదిలాబాద్, నిజామాబాద్, నిర్మల్, జగిత్యాల డీఎస్ఓలు ప్రశాంత్ పాటిల్, వికాస్ మీనన్, నాగిబాను, రవిప్రసాద్ ఉన్నారు.

# కవ్వాల్‌లో హైకోర్టు జీపీల పర్యటన



**జన్నారం, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

జన్నారం అటవీ డివిజన్ అడవుల్లో ఇద్దరు అడ్వకేట్ జనరల్లు, ఆరుగురు హైకోర్టు ప్రభుత్వ న్యాయవాదులు (జీపీ) శుక్రవారం పర్యటించారు. సఫారీ ద్వారా అడవుల్లో తిరిగి అటవీ అందాలు తిలకించారు. వన్యప్రాణులను చూసి మురిసిపోయారు. జన్నారం రేంజ్ పరిధిలోని గోండ్ గూడ బేస్క్యాంపు, బైసన్‌కుంట, తాళ్లపేట్ రేంజ్ పరిధిలోని మల్యాల వాల్టవర్ వద్దకు వెళ్లి సందర్శించారు. రేంజ్ అధికారి సుష్మారావు, డీఆర్వో మమత, బీట్ అధికారి లాలుబాయి అడవి అభివృద్ధి అంశాలను వివరించారు.

## నాగోబా ఆలయ ప్రధాన పూజారి
# మెస్రం కోసు కటోడా అస్తమయం



**ఇంద్రవెల్లి, జూన్ 6 (ప్రభాత సమాచారం)**

కేస్లాపూర్‌లోని నాగోబా ఆలయ ప్రధాన పూజారి మెస్రం కోసు శుక్రవారం కన్నుమూశారు. ఆయన అంత్యక్రియలు శనివారం గాదిగూడ మండలం బొడ్డీగూడ గ్రామంలో నిర్వహిస్తున్నట్లు కుటుంబ సభ్యులు తెలిపారు.